తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 14 మార్చి 2025 | పేజీలు-17

## రంజాన్ భాగంగా సిఐ ని కలిసిన మైనార్టీ అధ్యక్షుడు మాక్సూద్

**రాయికోడ్ మార్చి 13 (ప్రజా జ్యోతి)**



రంజాన్ మాసం కొనసాగుతున్న సందర్భంగా ప్రత్యేకంగా రాయికోడ్ మైనారిటీ అధ్యక్షుడు మక్సుద్ ప్రత్యేకంగా సిఐ హనుమంతుకు కలవడం జరిగింది. గ్రామంలో ఏలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఏమైనా సంఘటనలు జరిగితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు.

# వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ..!

- వైభవంగా రంగనాథస్వామి రథోత్సవం
- భారీగా తరలొచ్చిన భక్తులు
- శ్రీరంగాపూర్ క్షేత్రంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక పరిమళాలు
- పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి, ఆలయ ధర్మకర్త శ్రీకృష్ణ దేవరావు

- మిగతా2లో



**వనపర్తి ప్రతినిధి, మార్చి 13(ప్రజా జ్యోతి):**

శ్రీరంగాపూర్ క్షేత్రంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెల్లివిరిశాయి. రంగనాథస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. గోవింద నామస్మరణ.. మేళతాళాలు మోగు తుండగా వేడుక నిర్వహించారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు.శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి దర్శనంతో పరవశించిపోయారు .వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, ఆలయ ధర్మకర్త శ్రీకృష్ణదేవరావుతోపాటు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయం ఆవరణలోని రథం వద్దకు మేళతాళాల మోగుతుండగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తీసుకొచ్చారు. పండితులు రతాంగపూజ నిర్వహించగా..ఉత్సవ విగ్రహాలను రథంలో అధిష్ఠింపజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీకృష్ణదేవరావు రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రథోత్సవం రమణీయంగా సాగింది. ఈ వేడుకను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ గా తరలొచ్చారు.స్వామిని స్మరించుకుంటూ రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు.గోదాదేవి ఆలయం వరకు తేరు ఉత్సవం కొనసాగింది. అడుగడుగునా భక్తులు నీ రాజనాలు పలికారు.

## వైట్ విస్కీ ఉత్తమ ట్రెండింగ్ బ్రాండ్ గా 50 లక్షల కేసులు దాటిపోయింది

**– ఈ బ్రాండ్ కేవలం 344 రోజులలో 50 లక్షలు లేదా 5 మిలియన్ల కేసులను విక్రయించింది**




**శేరిలింగంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి):**

భారతదేశములో 3వ అతిపెద్ద స్పిరిట్స్ కంపెనీ ఐకానిక్ వైట్ ఇంటర్నేషనల్ గ్రెయిన్ విస్కీ తయారీదారు అయిన అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్ (ఏబిడి), ఆర్థిక సంవత్సరములో ఇంకా మూడు వారాలు మిగిలి ఉండగా, తన ప్రధాన బ్రాండ్ ఎఫ్?వై24-25 లో 50 లక్షల లేదా 5 మిలియన్ల కేసుల అమ్మకాలను దాటి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు తెలిపి, ప్రపంచవ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్స్ లో ఒకటిగా తన స్థానాన్ని బలపరచుకుంది. సెప్టెంబరు 2023 లో తన ప్రారంభము నుండి, ఐకానిక్ వైట్ విస్కీ తన సమకాలీన ఉత్పత్తి డిజైన్ మరియు ధృఢమైన వినియోగదారు డిమాండ్ ఆధారంగా ప్రెస్టీజ్ - అబౌ విభాగములో వేగాన్ని పుంజుకుంది.

- మిగతా2లో

# విపత్తులను ఆచరణాత్మక రీతిలో ఎదుర్కొవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ( ప్రజాజ్యోతి )13,**



మార్చి -2025, జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలకు సమర్థవంతంగా ఎదుర్కొనడానికి వివిధ శాఖల సమన్వయంతో శిక్షణకొరకు రిసోర్స్ పర్సన్స్ వాలంటీర్లను గుర్తించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ కలెక్టర్ ఛాంబర్ లో ఆపదమిత్ర పథకం అమలుపై వివిధ శాఖల ద్వారా వాలంటీర్లు, రిసోర్స్ పర్సన్స్ గుర్తింపు పై, జిల్లా యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఓ, మెప్మా, హెల్త్, రెవిన్యూ, ఫైర్, మత్స్య శాఖ, ఇండస్ట్రీస్, అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం విపత్తు ప్రమాద తగ్గింపు విపత్తు నిర్వహణ వ్యవస్థ'పై దృష్టి పెట్టడం, విద్యా సామర్థ్యాన్ని బలోపేతం చేయడం , సాంకేతిక పురోగతిని ఉపయోగించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని విపత్తులను మరింత ఆచరణాత్మక రీతిలో ఎదుర్కొనటానికి.ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే అన్ని జిల్లాలను కవర్ చేస్తూ దీనిని ముందుకు తీసుకు వచ్చిందని చెప్పారు, జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి ఆసక్తి గల యువతీ యువకులు, ఎన్ సీసీ, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, ఎక్స్ సర్వీస్ మెన్ , సివిల్ డిఫెన్సు ఉద్యోగులు, మహిళా సంఘాల వారు రిసోర్స్ పర్సన్స్, వాలంటీర్లను.జిల్లా నుండి 200 మంది యువ, ఉత్సాహ భరితమైన మరియు శక్తివంతమైన వాలంటీర్లను ఎంపిక చేయాలన్నారు .ఈ శిక్షణ రెండు బ్యాచ్ లుగా ఏర్పాటు చేసి మెదక్ టీఎన్జీవోస్ భవనం, మహిళా డిగ్రీ కళాశాల మెదక్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు, శిక్షణ సమయంలో వాలంటీర్లకు ఉచితంగా బోజన సదుపాయం, వసతి సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి మరియు వాటి నుండి ప్రజల ప్రాణాలను మరియు వారి యొక్క ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన శిక్షణను ఇవ్వడం మరియు ప్రభుత్వ శాఖల విధుల పైన కూడా అవగాహన కల్పించడం జరుగుతుంది. తెలిపారు.ఆపదమిత్ర పథకం ఈనెల 20 నుండి ప్రారంభమై 31 వరకు 12 రోజులు ప్రతిరోజు పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్నట్టు చెప్పారు.. ఉదయం 10:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు స్థానిక అగ్నిమాపక కేంద్రాలు వారి అధికార పరిధిలోని సాధారణ అత్యవసర పరిస్థితులలో సమన్వయం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ఇందిరా, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, మత్స్య శాఖ అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18న బ్రాహ్మణ సంఘం ఎన్నికలు.

**-సోమయాజుల రవీంద్ర శర్మ**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 13



మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలు ఈ నెల 18వ తేదీన తూప్రాన్ పట్టణంలోని దేవీ గార్డెన్స్ లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి సోమయాజుల రవీంద్ర శర్మ, సహాయ ఎన్నికల అధికారులు శాస్త్రుల మధుశ్రీ శర్మ, డి.జి. శ్రీనివాస శర్మలు తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగడానికి అన్ని రకాల చర్యలు తీసు కుంటామని తెలిపారు. జిల్లా బ్రాహ్మణ సంఘంలో సభ్యత్వం ఉన్నవారు ఎవరైనా పోటీ చేయవచ్చని తెలిపారు. జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికల షెడ్యూలు వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 18వ తేదీ ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నామినేషన్ల స్వీకరణ, మధ్యాహ్నం 1.30 నుంచి 2.00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 3.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, 3.00 గంటల నుంచి 3.15 గంటల వరకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, సాయంత్రం 3.15 నుంచి 4.00 గంటల వరకు ఎన్నికల సమయం, 4.00 నుంచి 4.30 వరకు ఓట్ల లెక్కింపు, సాయంత్రం 5.00 గంటలకు ఫలితాల ప్రకటన, తదుపరి ధృవపత్రాల అందజేత, ప్రమాణ స్వీకారం నిర్వహించ బడునని వారు తెలిపారు.

## వైట్ విస్కీ ఉత్తమ ట్రెండింగ్ బ్రాండ్ గా 50 లక్షల కేసులు దాటిపోయింది

-మొదటిపేజీ తరువాయి

ఐకానిక్ వైట్ విస్కీ ప్రవేశపెట్టబడినప్పుడు తూర్పు మరియు ఉత్తర భారతములో ఎఫ్ వై22-23లో 302 లక్షల కేసుల అమ్మకాలను రికార్డ్ చేసింది. ఎఫ్ వై23-24లో అమ్మకాలు 22.7 లక్షల కేసులకు పెరిగాయి, దీనితో డ్రింక్స్ ఇంటర్నేషనల్'స మిలియనీర్'స్ క్లబ్ రిపోర్ట్ 2024 ప్రకారం దీనికి 2023 కొరకు ప్రపంచవ్యాప్తంగా అత్యంత-వేగంగా అభివృద్ధి చెందిన స్పిరిట్స్ బ్రాండ్ గా గుర్తింపు పొందింది. తన విశేషమైన పురోగతిని కొనసాగిస్తూ, ఈ బ్రాండ్ ఎఫ్ వై24-25లో 50 లక్షలు లేదా 5 మిలియన్ కేసులను అధిగమించింది. టైటానిక్ వైట్ విస్కీ మైలురాయి గురించి మాట్లాడుతూ, ఆలోక్ గుప్త, మేనేజింగ్ డైరెక్టర్, అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్, ఇలా అన్నారు " తన అధునాతన బ్లెండ్ మరియు స్టైలిష్ ప్యాకేజింగ్ కొరకు యువతలో ప్రాచుర్యంలో ఉన్న విస్కీగా ఐకానిక్ భారతదేశములోనే మొదటి స్థానములో నిలిచి ఎఫ్ వై 25 లో కేవలం 344 రోజులలో 50 లక్షల కేసులను దాటడం అనేది ఏబిడికి ఒక నిర్వచించే క్షణము. ఈ బ్రాండ్ ఎల్ డిఏ బ్రాకెట్ లోకి ప్రవేశిస్తున్న వయసుకు వచ్చిన వినియోగదారుల ఊహలను తెలుసుకోగలుగుతున్న విధానా నికి, అలాగే ప్రతిష్ఠాత్మక ప్రపంచ వ్యాప్త విస్తరణ ప్రణాళికలతో 5 దేశాలలో అంతర్జాతీయ గుర్తింపు పొందినందుఉ మేమెంతో గర్విస్తున్నాము. ఈ మైలురాయి దేశీయంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా మా ఏకీకృత తయారీ మరియు పంపిణి బలాలను పెంచుతూ, అధిక-మార్జిన్ ప్రెస్టీజ్ అండ్ అబౌ విభాగములో మా ఉనికిని పెంచడముపై మా వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుంది.వైట్ విస్కీ యొక్క విజయము గురించి మాట్లాడుతూ, బిక్రం బసు, చీఫ్ ఇన్నొవేషన్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్, అలీడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ లిమిటెడ్, ఇలా అన్నారు ఐకానిక్ పనితీరుకు నాకెంతో సంతోషంగా ఉంది. దీనిని సమర్థవంతంగా, అభిరుచితో నడిపించిన మా బృందాలకు ప్రశంసలు దక్కాలి.మాండె సెలెక్షన్ 2024లో గోల్డ్ క్వాలిటి అవార్డ్ మరియు బ్రూసెల్స్ లో ఇంటర్నేషనల్ టేస్ట్ ఇన్స్టిట్యూట్ 2024 వద్ద సుపీరియర్ టేస్ట్ అవార్డ్ కూడా ఇచ్చి సత్కరించారు.

# వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ..!

-మొదటిపేజీ తరువాయి

శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం శ్రీరంగ నాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు .ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజక వర్గంలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపు కోవడం జరుగుతుందని, వనపర్తి సంస్థానాధీషులు సాంప్రదాయ బద్ధం గా ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా 30 అడుగుల ఎత్తు ఉండే రతాన్ని ప్రత్యేకంగా ఊరేగించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్స వాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగిందన్నారు.తెలంగాణ ప్రజలకు వనపర్తి నియోజకవర్గ ప్రజలకు శ్రీ రంగనాయక స్వామి ఆశీస్సులు ఉండాలని మొక్కుకోవడం జరిగిందని అన్నారు. శ్రీరంగా పురం మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ గాని రోడ్లు, పార్కులు గాని రిపేరు



చేయవలసి ఉందని, మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఒక కోటి 50 లక్షలుతో మినీ ట్యాంక్ బండ్, చరిత్ర ఆత్మక దేవాలయం చుట్టూ టూరిజం డెవలప్మెంట్ చేయవలసి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో శ్రీరంగాపురం దేవాలయానికి 10 కోట్లు కావాలని రిక్వెస్ట్ చేయడం జరిగిందని, త్వరలోనే వనపర్తికి సీఎం వచ్చినప్పుడు టెంపుల్ పరిసరాలనుఅన్ని డెవలప్మెంట్ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల ప్రజలు, భక్తులు, జిల్లా నాయకులు, మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సనాతన ఆయుర్వేద కల్ప వృక్షం మోదుగ మానవజాతికి ప్రకృతి అందించిన అమృత వనస్పతి

- మోదుగ పంచాంగాలతో కాయకల్ప శక్తీ
- కప పిత్త వాత రోగాలకు సంపూర్ణ ఆయుర్వేద చెట్టు
- భారత సంప్రదాయాలకు యజ్ఞాలకు సమిద ప్రమిద మోతుకు
- హోలీ రంగేళి వసంత కేలికి మోదుగ రసమే సర్వస్వం
- తెలంగాణ జానపద హోలీ గేయాలకు గోగుపుల జాతర

రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 13

ఋతువులలో వసంత రుతువు ఆహ్లాదకరమైన ఆనంద మనశ్శాంతిలని ఇచ్చే ఋతువుగా వేదాలలో పురాణాల్లో చెప్పబడింది ఋతువులలో రారాజు వసంత రుతువు అయితే ప్రబంధాలకు కవులకు వసంత రుతువును అభివర్ణించి ప్రేమ రసాలను కురిపించే చెట్లు చిగురించి ప్రకృతిలో గుబాలించే వసంత రుతు ఒకటి అయితే ఈ రుతువులో ముందుగా వచ్చే మోదుగ పూలు పక్రృతికి కుంకుమను పరిచి అద్భుత తివాతిగా మనకు గోచరిస్తాయి ఎరుపు రంగు పూలతో మోదుగ చెట్టు కుంకుమ విరబోసినట్లు ఉండడమే కాకుండా కోటానుకోట్ల ఆయుర్వేద ఔషధ గుణాలు కలిగి ఉండే మోదుగ చెట్టు భారతీయ సనాతన వేదాల నుండి పురాణాలు నేటి వరకు కూడా ప్రముఖ పాత్ర వహిస్తున్నది యజ్ఞంలో వాడడానికి మోదుగ సమిధలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది యజ్ఞాల్లో వాడే ఐదు రకాల సమిధల లో మోదుగుతోపాటు రావి రాగి మామిడి మఱ్ఱి సమితలను ఉపయోగిస్తారు అన్నిటికన్నా మోదుగ వృక్షం విశిష్టత అద్భుతమైనదని ఆయుర్వేద చరక సహిత గ్రంథాల్లో కల్పగా పేర్కొనడం జరిగింది వనస్పతుల్లో కల్ప అనగా ఒక అవసరాలకే కాకుండా ఆయురారోగ్యాలను కాయకల్ప లను అందించే అన్ని రకాల రుగ్మతలకు సంపూర్ణ శక్తిని అందించే వాటిని కల్పగా ఆయుర్వేదం పేర్కొంటుంది దీని పంచాంగాలు జీవులలోని అన్ని రకాల వ్యాధులను నివారించడమే కాకుండా నవ శక్తి జీవాలను అందిస్తాయని ఆయుర్వేదం పేర్కొంటుంది దీని ఆకులు తినడానికి ఇస్తరాకులుగా ఎంతో విశిష్టతను కలిగి ఉండగా నేడు మానవుని నిర్లక్ష్యం వల్ల అవిటిని వాడుకోకపోయినా ఇప్పటికైనా ప్రతి యజ్ఞయాగాదులకు దేవాలయాలలో సాధుసంతులు యోగులు వీటిని తినడానికి ఉపయోగిస్తుంటారు మోదుగు ఇస్తారులో తినడం వల్ల మనలో ఉన్న జీర్ణాశయ వ్యాధుల నిర్మూలన కాకుండా కపపిత్త వాత రోగాలు కూడా నివారించబడతాయని అందుకే యుగాల నుండి నేటి వరకు మోతుకు ఇస్తరాకులు వాడడం ఆనవాయితీగా వస్తున్నది దీని బెరడును వాడడం వల్ల పిత్త రోగాలను తొలగించి ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలుపుతుంది దీని పంచాంగాలు అనగా చెట్టు బెరడు ఆకులు పువ్వు కాయలు గింజలు సంపూర్ణ ఆరోగ్యానికి కాయకల్ప కు శక్తిని అందిస్తాయని ఆయుర్వేద శాస్త్రం తెలుపుతున్నది తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా రామాయంపేట మండలంలో విస్తారంగా మోదుగ చెట్లు పట్టణానికి దగ్గరలోనే ఉండడం ఎఱ్రని పూలతో దారం మట వెళ్తుంటే కళ్ళకు పండుగ చేస్తున్నాయని ప్రజలంటున్నారు పలాసాని సంస్కృతంలో పలాస్ అంటారు చిలుక ముక్కును పోలివ్వండి ఎఱ్రగా కాకుండా తెల్ల మోతుకు పచ్చ మోతుకు రకాలుగా పూలు ఉంటాయి ముఖ్యంగా ఎఱ్రగా ఉండే మోత్కు అన్ని ప్రాంతాల్లో లభిస్తుండగా



తెల్ల మోతుకు అనేది దొరకడం గగనకుస్వమని అది దొరికితే ఆయుర్వేదంలో ఎన్నో సమీకరణలు సాధించవచ్చు అని ఆయుర్వేద పండితులు అంటున్నారు ముఖ్యంగా అలాంటి తెల్ల మోదుగలు అనేక అద్భుతాలు ఉంటాయని వాటిని వెతకడానికి అనేక మంది సాధకులు ఆయుర్వేద పండితులు ఆయాస పడుతుంటారు అది లభించడం అదృష్టంగా భావిస్తారు ఇది దేవత వృక్షమని దీని కిందనే పాండవులు వనవాసంలో ఈ పూలతో వసంతకేలి ఆడారని ద్రౌపతి ఈ చెట్టును దీవించి ఎవరైతే హోలీ రోజున దీని పూల రసంతో స్నానం చేస్తారా వారికి ఆయురారోగ్యాలు ఉంటాయని చెబుతున్నాయని పురాణాలు చెబుతున్నాయి కానీ ఆయుర్వేద పరంగా ఈ యొక్క పూలరసం వల్ల మనకు రుత వు మారకం శిశిరం నుండి వసంతానికి మారడంతో జీవులలో జరిగే అనేక ఆరోగ్య మార్పులకు ఆరోగ్యాన్ని అందిస్తాయి శరీరంలో వాత పిత రోగాలను ఈ రసం రక్షణ కల్పిస్తుందని అందుకే హోలీ కి మోదుగ చెట్టుకు ప్రత్యేక అనుబంధం మన సనాతన ధర్మం ఏర్పాటు చేసిన నేటి తరం పట్టించుకోవడంలేదని దానివల్ల రసాయన మందులను కోడిగుడ్లను లాంటివి కొట్టుకొని అనారోగ్యాన్ని పొందుతున్నారని పకృతి శాస్త్రవేత్తలు అంటున్నారు తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా హోలీకి ఆడవారు జానపద పాటల్లో గోగిపూలను అంటే మోదుగు పూలను పల్లవిగా పాడుతూ పాటలు పాడడం అంటే తెలంగాణ హోలీ పండుగ జీవితం మోతుకు పూలతో ముడిపడి ఉన్నదని దాన్లో ఉన్న ఆయుర్వేద రహస్యాలను తెలుసుకోమని చెబుతున్నాయి వీటి పూలను వాన పడక ముందే తీసుకపోవచ్చు నీడన ఎండబెట్టి కషాయంగా కాఫీ టీ గా తాగుతా ఉంటే లోపల ఉన్న వేడి మీలాంటి సెగ రోగాలు పోవడమే కాకుండా జీర్ణాశయము పిత్తాశయము సుబ్రమవుతాయని ఈ ఆయుర్వేద కల్ప మోదుగ చెట్టును ఇప్పటికైనా ఈ తరం గుర్తించి దీనిని వాడడం వల్ల తమ్మిగాకుండా పూర్వ తరాలకు కూడా విజ్ఞానాన్ని అందించవచ్చు స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ ప్రతి సంవత్సరం మోదుగ చెట్ల వద్దకు వెళ్లి పూలను సేకరించడమే కాకుండా వాటిని ఎండబెట్టి వాటి నుంచి కషాయం కూడా క్రీడాకారులకు విద్యార్థులకు అందించడం జరుగుతున్నది హోలీ రోజును పూలను సుమారుగా అనేక లీటర్ల నీళ్లతో కలిపి ఉడికించి దానిని రంగోలిగా ఆడుతుండడం ఆనవాయితీగా కొనసాగుతున్నది

# పదవ బెటాలియన్ ను సందర్శించిన అడిషనల్ డిజిపి సంజయ్ కుమార్





- బెటాలియంలో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్ పార్కు
- బెటాలియంలో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకున్న అడిషనల్ డీజీపీ
- పదవ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య తో భేటీ గద్వాల ఎస్పీ

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి:13**

అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండలకేంద్రంలో అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ ఐపీఎస్ తెలంగాణ స్పెషల్ పోలీస్ వారు గురువారం రోజు 10వ బెటాలియన్ ను సందర్శించారు. బెటాలియన్ లో కుటుంబ సభ్యుల సంక్షేమం కొరకు నూతనంగా నిర్మించిన చిల్డ్రన్ పార్క్ ను మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను అడిషనల్ డిజిపి సంజయ్ కుమార్ జైన్ ఐపీఎస్ ప్రారంభించారు. గద్వాల ఎస్పీ టి.శ్రీనివాస రావు బెటాలియన్ కమాండెంట్ ఎన్ వి,సాంబయ్య ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారుతదుపరి అడిషనల్ డీజీపీ బెటాలియన్ సిబ్బందితో ఇంటరాక్ట్ అవడం జరిగింది వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. బెటాలియన్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై కమాండెంట్ ఎన్.వి సాంబయ్యతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కమాండెంట్ ఎం జయరాజు, అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాసులు, పాణి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రాజారావు, రాజేష్, రమేష్ బాబు, శ్రీధర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి13:**

రానున్న తీవ్ర ఎండాకాలంలో వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ విసి హాల్లో వాతావరణం మార్పులు వేసవికాలం ఎండ తీవ్రత వడదెబ్బ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరు ప్రయాణాలలో త్రాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు. ఎండ తగలకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని ఐఎండి సూచనలు పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు మహిళలువృద్ధులు గర్భిణీలు ఎండ పట్ల తగు జాగ్రత్త వహించాలన్నారు. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ ఉపయోగించాలని నిమ్మరసం మజ్జిగ పండ్ల రసాలు వంటి ఇంట్లో తయారు చేసిన పానీయాలు కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలన్నారు. పుచ్చకాయ, కర్బూజా, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ, పాలకూర లేదా ఇతర స్థానికంగా లభించే పండ్లు కూర గాయలు వంటి అధిక నీటి పరిమాణం గల సీజనల్ పండ్లు కూర గాయలు తినాలన్నారు. సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించాలని తలను కప్పుకోవాలని సూర్య రష్మి తగలకుండా గొడుగు టోపీ టవల్ వాడాలన్నారు. అనారోగ్యంగా భావిస్తే విపరీతమైన వేడి సమయంలో చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగాలి. వడదెబ్బ అనేది మెడికల్ ఎమర్జెన్సీ కావున అయోమయం గందరగోళం ఆందోళన చిరాకు మూర్ఛ లేదా కోమ వంటివి పెద్దలలో కలుగుతాయని, శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల వరకు ఉండి తలనొప్పి ఆందోళన,వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం వంటివి కలుగుతాయన్నారు



.కూలీలు పని ప్రదేశంలో చల్లని త్రాగునీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్మికులు నేరుగా సూర్య రష్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్మికులకు కూలీలకు షెడ్డు ఏరియాలో ఏర్పాటు చేయాలన్నారు. మీ ఇంటిని చల్లగా ఉంచండి షెటర్లు లేదా చలువ పందిల్ల ను ఉపయోగించండి. రాత్రివేళ కిటికీలను తెరవాలి. పగటిపూట దిగువ అంతస్తులలో ఉండడానికి ప్రయత్నించాలని శరీరాన్ని చల్లబరచటానికి ఫ్యాన్, తడి బట్టలను ఉపయోగించాలన్నారు.ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుండి మూడు గంటల వరకు ఎండలో బయటకు రాకూడదనీ ఇలాంటి జాగ్రత్తలు వేసవిలో తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం దీనికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ గారిమా నరుల, డి. ఎం. హచ్. ఓ. సౌభాగ్య లక్ష్మి తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులయిన వేళ

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 13 (ప్రజా జ్యోతి):**



నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణా మండలం మురహరదొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకోవడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా పాత్రల్లో వ్యవహరించి తాము ఎంచుకున్న తరగతి గదిలలో పాఠశాలలో తమతో పాటు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా ఆకర్షణీయమైన టి ఎల్ ఎంతో చక్కగా పాఠాలు బోధించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ గా శిరీష, డిప్యూటీ కలెక్టర్ గా బీరేంద్ర, జిల్లా విద్యాధికారిగా భరత్ మండల విద్యాధికారిగా అక్షయ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా శివశంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రజ్వల్ మరియు ఉపాధ్యాయులుగా భవాని, సింధు,రాధిక, రాజేశ్వరి,మీనాక్షి,లక్ష్మి,అంకిత, నందిత, మహేశ్వరి,నవీన్ పి.ఈ. టి. గా రాఘవేంద్ర వ్యవహరించారు. ,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న,సీనియర్ ఉపాధ్యాయులు గుర్జాల నాగరాజు,జి. రమేష్,కె.నరేష్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.అజయ్,కుమారి,ఆకాంక్ష, గ్రామ పెద్దలు ప్రతాప్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో హెూలీ సంబరాల కలర్ ఫుల్ డ్రెస్ పోటీలు



**పరిగి, మార్చి 13 (ప్రజాజ్యోతి):**

పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూర్ యందు హెూలీ పండుగ సంబరాలను నిర్వహించి హెూలీ ప్రాధాన్యతను ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ వివరించారు. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యూనిఫార్మ్లలో రావడం సర్వ సాధారణం అయితే ప్రతి గురువారం విద్యార్థిని విద్యార్థులు సివిల్ డ్రెస్‌లో పాఠశాలకు హాజరవుతారని, హెూలీ పండుగ సందర్భంగా రంగు రంగుల డ్రెస్సులలో ముస్తాబయి వచ్చిన విద్యార్థినీ విద్యార్థుల మధ్య డ్రెస్ పోటీలు నిర్వహించారు. రంగురంగుల డ్రెస్సులు వేసుకోవడం వల్ల ఉల్లాసంగా ఉత్సాహంగా ఉన్నామని విద్యార్థులు తెలియజేశారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానో పాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎం నర్సింలు, రాజు , విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఒంటి పూట బడులు ఈ నెల 15 తారీకు నుండి ప్రారంభం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 13:**

తెలంగాణ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రమంతటా ఒంటి పూట బడులు ఉత్తర్వులు జారీ ఈ నెల 15 తారీకు నుండి. ఉదయం 8 గంటల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు మరియు పదవ తరగతి పరీక్షలు సెంటర్ల పడిన స్కూళ్లలో మధ్యాహ్నం 1, గంట నుండి 5 గంటల వరకు ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం తెలపడం జరిగింది.

# మంచి మనసున్న మీ సేవ పరశురాం

**వనపర్తి జిల్లా (ప్రజా జ్యోతి) 13 మార్చ్**

చిన్నంబావి మండలంలో కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు మీసేవ జుర్రు పరుశురాం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్. పెన్ .పెన్సిల్.స్కేల్ .ఎరేజర్. వంటి ఎక్సమ్‌కు సంబంధి ంచిన కిట్టును సొంత డబ్బులతో అందించి తన మంచి మనసును నిరూపించుకున్నాడు .అలాగే పదవ తరగతిలో ఎవరైతే ఈ పరీక్షలు మంచిగా రాసి 10/10 లేదా 9/9 మార్క్స్ పర్సంటేజ్ సాధించిన ఎంతమంది విద్యార్థులకైనా మూడువేల రూపాయలు బహుమతిగా అందిస్తానని ఈ సందర్భంగా మాట ఇచ్చారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా అందరూ పరీక్షలు మంచిగా రాసి అందరూ 10/10 సాధించాలని కోరారు జిల్లాలో వెనకబడిన మండలం చిన్నంబావి కానీ చదువులో ముందుందని నిరూపించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు అందరికీ బెస్ట్ ఆఫ్ లక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల యువత అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్. శంకర్. శీను.రమేష్, శ్రీమంతుడు. శివశంకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు



**సంగారెడ్డి ,మార్చ్ 13, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీని మర్యాద పూర్వకం గా ని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మరియు జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం సంక్షేమ సంఘం బీసీ నాయకులు. ఈ సందర్భంగా ఢిల్లీ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లి కార్జున్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీని మర్యాదపూర్వకలవడం జరిగిం దన్నారు. జిల్లా బీసీ సంఘం నాయకులు అధికారులకు ఎల్లవేళలా సహకరించడం జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యనిర్వక అధ్యక్షుడు ప్రభు గౌడ్ మరియు రాష్ట్ర సంఘ నాయకులు శ్రీ కృష్ణయ్య , సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కరణ్ జిత్ సింగ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## 21 ఏళ్లనాటి సమస్యను పరిష్కరించిన వైస్ చైర్మన్. దారం శంకర్




**కల్హే ర్ /నారాయణఖేడ్,మార్చ్ 13.ప్రజా జ్యోతి:**

ఒకటి కాదు రెండు కాదు సుమారు 21 ఏళ్లుగా మురికి కాలువ లేక ఇళ్ల చుట్టుపక్కల నుండి వచ్చే దుర్గంధాన్ని భరిస్తూ,తప్పనిసరిగా నివాసం ఉంటున్న కాలనీ వాసులకు నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ విముక్తి కలిగించారు. ఖేడ్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డులోనీ బైపాస్ రోడ్డు సమీపంలో పలు కాలనీలలో సుమారు 21 ఏళ్లనుండి మురికి కాలువలు లేకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురయ్యారు. సమస్య గురించి కాలనీల వాసులు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ తక్షణమే స్పందించి మురికి కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా దారం శంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ ప్రజల ప్రధాన అవసరాలైన మురికి కాలువలు, సిసి రోడ్లు,తాగునీరు,వీధి దీపాలు నిరంతర పర్యవేక్షణ చేసి ఏర్పాటు చేస్తున్నాము అన్నారు .పదవులు ఉన్నలేకున్నా ప్రజాసేవచేయడమే తమ ధ్యేయం అన్నారు. ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసుల ఆనందానికి అవధులు లేకుండపోయాయి. ఈ సందర్భంగా కాలుని వాసులు ఎమ్మెల్యే మరియు దారం శంకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి:రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి13:**

మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలం పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని,సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధగా చదువు కుంటే ఉజ్వల భవిష్యత్తు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






**- కొండాపూర్ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్**

**-సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము, కేజీవిబి,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్సం**

**సంగారెడ్డి, మార్చ్ 13, ప్రజా జ్యోతిని ప్రతినిధి :-**

కొండాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం విస్తృతంగా పర్యటించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహమును, కేజీబీవీ బాలికల పాఠశాలను, ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులతో మాట్లాడారు. త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధి దారులకు అందించాలన్నారు. కస్తూరిబా బాలికల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. అభ్యాస దీపికలో ఉన్న ముఖ్యమైన ప్రశ్నలను నేర్చు కోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చేతిరాతతో రాస్తూ చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కస్తూరిబా పాఠశాల విద్యార్థులతో చదువు, యోగా, మెడిటేషన్, కృత్తిమ మేథా (ఏఐ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెంట్ ) పై పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చక్కగా సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిషన్ షెడ్ ను, స్టోర్ రూమ్ ను, పరిశీలించారు. ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థుల కు నూతన మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని వసతి గృహ సంక్షేమ అధికారికి కలెక్టర్ సూచించారు. వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్టు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు .10వ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నదని విద్యార్థులు కష్టపడి చదవాలని విద్యాశాఖ తరఫున అందజేసిన స్టడీ మెటీరియల్ చదవాలని సూచించారు. చదువు కుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని కిచెన్ షెడ్డును స్టోర్ రూమ్ను డైనింగ్ హాల్ను కలెక్టర్ పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సిబ్బందికి సూచించా రు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ చలపతి రావు, ఏఈ మాధవ రెడ్డి, కొండాపూర్ ఎంపీడీవో ,కొండాపూర్ తహసిల్దార్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా మీడియా మిత్రులందరికీ నమస్కారం.

ఆదివారం అనగా తేది 09-03-2025 రోజున నాంపల్లి గృహకల్పలోని తెలంగాణ గెజిటెడ్ సెంట్రల్ ఆఫీస్ భవనంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనుబంధ సంస్థ అయిన తెలంగాణ ఎంపీడీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో తెలంగాణ ఎంపీడీవో రాష్ట్ర అధ్యక్షురాలుగా శ్రీమతి జొన్నల పద్మావతి గారు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా గంగుల సంతోష్ కుమార్ వైస్ ప్రెసిడెంట్స్ గా శేషాద్రి, దివ్య దర్శన్, భారతి, సెక్రటరీగా యం.మోహన్, జాయింట్ సెక్రటరీలుగా చిరంజీవి, యాకూబ్ నాయక్, హిమబిందు, కోశాధికారిగా మహేష్ బాబు గార్లను మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ జమల రెడ్డి,పబ్లిసిటీ సెక్రటరి వివేక్ రాం, ఆఫీస్ సెక్రటరీ శేషగిరి శర్మ,కల్చరల్ సెక్రటరి . స్వరూప, స్పోర్ట్స్ - గేమ్స్ సెక్రటరి. శ్రీనివాసులు,, ఈసీ మెంబర్స్‌గా వేంకటేశ్వర రావు, శ్రీనివాస్, బాల కృష్ణ, SP jayalakshmi పూర్తిస్థాయి బాడీని ఎన్ను కోవడం జరిగింది. TGO భవన్‌లో ఈరోజు TGO అధ్యక్షులు శ్రీ ఏలూరి




శ్రీనివాస రావు, సెక్రటరి సత్యనారయణ గారు, TGO ఎన్నికల అధికారు లు కృష్ణ యాదవ్ ,శ్రీరాంరెడ్డి గారు నూతనంగా ఎన్నికైన TMPDOs కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు

## నారాయణఖ యూత్ కరేజ్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాల వస్తువుల పంపిణీ కార్యనిర్వహణ

**- సంస్థ అధ్యక్షుడు ఇమ్రాన్**

కల్చ ర్ / నారాయణఖేడ్. 13. మార్చి ప్రజాజ్యోతి

యూత్ కరేజె సంస్థ 2020లో ప్రారంభమై అయింది. 2021లో ప్రభుత్వ అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించబడింది సంస్థ అధ్యక్షుడు ఇమ్రాన్ మాట్లాడుతూ, ఈ రంజాన్ మాసంలో 600 బస్తాలను పంపిణీ చేశామని తెలిపారు. ఇందులో జమ్మియతే అహేలే హదీస్ వారి తరపున 400 బస్తాలు, మిగతా 200 బస్తాలు నారాయణఖేడ్ యూత్ కరేజ్ సంస్థ తరపున పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, ప్రతినెలా అవసరమైనవారికి సహాయం అందించడంతో పాటు, ఆసుపత్రులు, నిరాశ్రయ గృహాలు, ఇతర అత్యవసర సేవలలో సహాయం



చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా అందరికీ సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద ప్రజలకు ఊరట

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి13 (ప్రజా జ్యోతి)

సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్య ఖర్చు భారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వనస్థలిపురంకు చెందిన భవిరిశెట్టి జ్యోతి ఆర్థిక ఇబ్బందుల రిత్యా వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్ సహకారంతో మధుయాష్కీ గౌడ్ ను సంప్రదించగా స్పందించిన ఆయన రూ .60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు చెక్కును గురువారం జ్యోతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది



సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలు గుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, నరేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్

నందిగామ, మార్చి 13 (ప్రజాజ్యోతి):

హెూలీ పండుగ సందర్భంగా ప్రజల శాంతిభద్రతలను పరిక్షించేందుకు తోడ్పడాలని నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12 వరకు జరుపుకోవాలని సూచించారు. ఆ తర్వాత ఎవరైనా హెూలీ ఆడుతున్నట్లు తెలిస్తే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇష్టపడని వ్యక్తులు ప్రదేశాలు వాహనాలపై రంగులు చెల్లితే కఠినంగా నిషేధించబడిందన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పోయడం శరీరక మానసిక వేధింపుల కు గురి చేయడం తీవ్రంగా నేరం కిందికి పరిగణించబడు తుందని పేర్కొన్నారు. పబ్లిక్ రోడ్డు బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం అసభ్యంగా ప్రవర్తించడం మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధమని అన్నారు.



ప్రజలు పోలీసులకు సహకరించి హెూలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

## ఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు



సంగారెడ్డి ,మార్చ్ 13 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీని మర్యాదపూర్వకం గా ని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మరియు జిల్లా వెనుక బడిన తరగతుల సంఘం సంక్షేమ సంఘం బీసీ నాయకులు. ఈ సందర్భంగా ఢిల్లీ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఎస్పీని మర్యాదపూర్వకలవడం జరిగిందన్నారు. జిల్లా బీసీ సంఘం నాయకులు అధికారులకు ఎల్లవేళలా సహకరించడం జరుగుత ఒదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘంకార్య నిర్వక అధ్యక్షుడు ప్రభుగౌడ్ మరియు రాష్ట్ర సంఘ నాయకులు శ్రీ కృష్ణయ్య , సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కరణ్ జిత్ సింగ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కి వినతిపత్రం అందించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



బాలానగర్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఉన్న సమస్యల పై గురువారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్‌ని కలిసి పెండింగ్లో ఉన్న స్మశాన వాటిక నిధుల కొరకు, దీన్ దయాల్ నగర్, నాగార్జున కాలనీ, భరత్ నగర్ కాలనీలోని ఎల్ఐజి మిగతా బస్తీల్లో కాలనీలో రోడ్ల కొరకు వినతి పత్రం అందించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**

మెదక్ (ప్రజాజ్యోతి )



మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ,ఆప్యాయత సంతో షాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హెూలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది

**– శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**




**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :**

ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ కు చెందిన ఎల్.వనిత అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని సంప్రదించారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి మంజూరైన 1,50,000/- లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ముఖ్య మంత్రి సహాయ నిధి మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులు రాఘవులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**– హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి జోన్‌లో ఉన్న భాగ్యనగర్ కాలనీలోని నారాయణ పాఠశాల లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థి ఒక సంవత్సర కాలంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని విద్యార్థి ప్రత్యక్షంగా తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుంది. విద్యార్థి నేర్చుకున్న అంశాలు ఏమిటంటే లిట్రసి స్కిల్స్, న్యూమరసి స్కిల్స్, జనరల్ అవేర్నెస్, రైమ్స్ అండ్ స్టోరీస్, గ్రాస్ మోటార్స్, ఫైన్ మోటార్స్, స్ట్రీమ్, ప్రాక్టికల్ లైఫ్ స్కిల్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మొదలైన అంశాలను విద్యార్థులు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డిజిఎం గోపాల్ రెడ్డి, కూకట్ పల్లి జోన్ ఏజీఎం వేణుగోపాల్ పాల్గొని విద్యార్థులు చెప్పిన అంశాలను విని, కుండను తయారు చేసే విధానం ప్రత్యక్షంగా పాల్గొని అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ సుజాత, ఆర్ అండ్ డి శ్రీవల్లి, కోఆర్డినేటర్ సోనియా, కృష్ణనాథ్, వైస్ ప్రిన్సిపల్ సబీనా తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## పార్కు స్థలం కబ్జా ఫిర్యాదుతో శివగంగ కాలనీకి హైడ్రా అధికారులు

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి13 (ప్రజా జ్యోతి)**

పార్కు స్థలం కబ్జా అయిందని వచ్చిన ఫిర్యాదుతో గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శివగంగ కాలనీకి హైడ్రా అధికారులు విచ్చేసినట్లు కాలనీ అధ్యక్షుడు తొంట బాబు తెలిపారు. శివం హిల్స్ కాలనీ వాసి అయిన చంద్రా రెడ్డి సుమారు 153గజాల స్థలాన్ని కబ్జా చేసినట్లు హైడ్రాధికారికి కాలనీవాసులు తెలపగా తాను కబ్జా చేసినట్లు వచ్చిన ఆరోపణలు వాస్తవమేనని చంద్రారెడ్డి అధికారుల ముందు ఒప్పుకున్నాడు.ఇదే స్థలాన్ని కబ్జా చేసినట్లు గతంలో జోనల్ కమీషనర్,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లలో ప్రజావాణిలో పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు వాపోయారు. శివగంగ కాలనీ పేరు చెప్పుకొని లెటర్ ప్యాడ్లు తయారు చేయించి కాలనీలలో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని కాలనీవాసులు చంద్రా రెడ్డి పై ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ అట్టి భూమి విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని కాలనీవాసులు తెలిపారు.



కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నకిరేకంటి వెంకటేష్ గౌడ్, సెక్రెటరీ సతీష్ రెడ్డి,దుర్గం నరసింహ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు విద్యుత్ శాఖ ఏడి దుర్గాప్రసాద్

**– రైతులకు విద్యుత్ అంతరాయం లేకుండా సిబ్బంది పని చెయ్యాలి.**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(మార్చి13)**

విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని గుమ్మడిదల డివిసన్ విద్యుత్ శాఖ ఏడి దుర్గాప్రసాద్ అన్నారు, గురువారం రోజు జిన్నారం మండలంలోని జంగపేట్, దాదిగూడెం గ్రామాలల్లో ఆయన పర్యటించారు నేరుగా రైతులను కలిసి విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు రబీ సీజన్‌లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులతో నేరు గా ఆయన మాట్లాడారు ట్రాన్స్ పర్ మర్మర్‌ల పనితీరు విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలున్న విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకు రావాలని ఆయన తెలిపారు విద్యుత్ సరఫరా లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆయా గ్రామాల లైన్ మెన్ లకు సిబ్బందికి సూచించారు. వినియోగదారుల పట్ల విద్యుత్ సిబ్బంది స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. జంగపేట్, దాదిగూడెం గ్రామాల రైతులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఏ.ఈ. వెంకటేశ్వర్లు రైతులు గోవర్ధన్ రెడ్డి, కొర్వి కుమార ,యాదగిరి, నరసింహ, విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు



## కాంగ్రెస్ సేవాదళ్ మండల కార్యదర్శిగా సభ కిషన్ నాయక్

**– నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ మండల కార్యదర్శిగా సభ కిసాన్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా కిషన్ నాయక్ కు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు. కష్టపడి పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిటికీ తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని తద్వారా ప్రజలంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కిషన్ నాయక్ మాట్లాడారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతల్ని నెరవేరుస్తానని తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, ప్రధాన కార్యదర్శి బట్టు శీను,నల్లవెల్లి మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు శ్యాంసుందర్, ఉపాధ్యక్షులు భాస్కర్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమ లేష్, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు పూజరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బూర్గుల రామకృష్ణారావు జయంతి వేడుకలు

**ఫరూక్నగర్, మార్చి 13 ప్రజా జ్యోతి ( ప్రతినిధి):**

బూర్గుల గ్రామంలో ఘనంగా బూర్గుల రామకృష్ణారావు జయంతి వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గుల గ్రామం నాయకులు మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు, హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వతంత్ర సమరయోధుడు, మా గ్రామానికి చెందిన నాయకుడు కావడం మాకు చాలా ఆనందంగా ఉంది అన్నారు. గ్రామంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన పలు కార్యక్రమంలో గురించి పలువురు ఎదవ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దివ్యాంగ విద్యార్థులకు బోధన అందిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయాలి : సుప్రీమ్ కోర్టు కీలక తీర్పు




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 లెక్కల ప్రకారం 81000 మంది దివ్యాంగ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయి ఉన్నారు. ప్రస్తుతం విద్యా శాఖ నందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక ఉపాధ్యాయులైన IERP లు 790 మంది గత 19 సంవత్సరాలుగా విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. సుప్రీమ్ కోర్టు తేది 07/03/2025 రోజున ఇచ్చిన తీర్పు ప్రకారం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందిస్తూ కాంటాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న రోజు వారి వేతనం కింద పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను వారి యొక్క సర్వీసును పరిగణలోకి తీసుకొని వారికి పే స్కేల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నందు ప్రస్తుతం 790 మంది ప్రత్యేక ఉపాధ్యాయులైన IERPలు గత 19 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందించడం జరుగుతుంది. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మహారాష్ట్ర నందు 3100 మందినీ, మణిపూర్ రాష్ట్రం నందు 272 మందినీ, హర్యానా రాష్ట్రంలో 146 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయడం జరిగింది.ప్రస్తుతం పని చేస్తున్న IERP లు ప్రత్యేక విద్యకు సంబంధించి విద్యార్హతలు కలిగి ఉండి, రిహాబిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేత గుర్తింపబడిన సర్టిఫికెట్ను కలిగి ఉండి నోటిఫికేషన్ ద్వారా రాత పరీక్ష నిర్వహించి రోస్టర్ కం రిజర్వేషన్ పద్ధతిలో నియమించడం జరిగింది. గత ప్రభుత్వం 2020-21 విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం GO MsNo:97 ప్రకారం 18500 మంది పిల్లల సంఖ్య ప్రకారం 1523 పోస్ట్ లు (ప్రాథమిక స్థాయిలో 796 SGT పోస్ట్‌లు , ఉన్నత స్థాయిలో 727 పోస్ట్‌లు శాంక్షన్ చేయడం జరిగింది. ఇందులో ప్రమోషన్‌ల కోసం 516 పోస్ట్ లను పక్కన పెట్టడం జరిగింది. అందులో ప్రమోషన్ కి ఎలిజిబుల్ అయినా ప్రత్యేక ఉపాధ్యాయులు SGTలు లేక పోవడం వల్ల 384 స్కూల్ అసిస్టెంట్ పోస్ట్‌లు ఖాళీ గా ఉన్నాయి.అదే విధంగా నోటిఫికేషన్ ఇచ్చిన 796 ఎస్జీటీ పోస్ట్ లలో 277 ఎస్జీటీ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి, అలాగే నోటిఫికేషన్ ఇచ్చిన 220 స్కూల్ అసిస్టెంట్ పోస్ట్‌లలో 30 స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీగా మిగిలి ఉన్నాయి .మొత్తంగా 670 పోస్టుల వరకు ఖాళీగా ఉన్నాయి. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 19 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో నమోదైన దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులైన IERPల సర్వీస్ ని పరిగణలోకి తీసుకొని వారికి సుప్రీంకోర్టు ధర్మాసనం తేది : 07/03/2025 రోజున ఇచ్చిన తీర్పు ప్రకారం PAY SCALE అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర IERPల సంఘం పక్షాన రాష్ట్ర అధ్యక్షులు రాఘవేందర్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిపెల్లి రమేష్ గారు రాష్ట్ర ప్రభుత్వమును కోరారు.

# పూరీ తీరాన ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను నిర్వహించిన

- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్
- ఎమ్మెల్సీ కవిత సైకత శిల్పంను ఏర్పాటు చేసిన రవీందర్ యాదవ్
- వారికి నూతన వస్త్రాలను అందించిన రవీందర్ యాదవ్
- పర్యాటకులను ఆకట్టుకుంటున్న సైకత శిల్పం
- కవిత ది ఫేస్ బిహైండ్ బతుకమ్మ గ్లోబల్ రీచ్
- ఎమ్మెల్సీ కవితపై ఉన్న అభిమానంతో స్వయంగా పూరీ వెళ్లి సంబరాలు



**శేరిలింగంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి):** పూరీలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఘనంగా నిర్వహించారు.పూరీ తీరాన ఎమ్మెల్సీ కవిత సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. జన్మదినం సందర్భంగా ఒడిశా కళాకారుల నృత్యాలు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. పూరీ సముద్రం చెంద రూపుదిద్దిన సైకత శిల్పం చూపరుల ను ఆకట్టుకుంటుంది. సైకత శిల్పంలో కవిత ది ఫేస్ బిహైండ్ బతుకమ్మ గ్లోబల్ రీచ్ అని అందులో పేర్కొన్నారు. అచ్చం ఎమ్మెల్సీ కవితలా రూపుదిద్దిన సైకత శిల్పం చెంత కళాకారులతో కలిసి భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవిత బర్త్ డే వేడుకలను జరుపుకున్నారు. కళాకారులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. పలువురు కళాకారులకు నూతన వస్త్రాలను అందజేశారు. వారితో కలిసి శుభాకాంక్షలను తెలుపుతూ వీడియోను రూపుదిద్దారు. డ్రోన్ తో సైకత శిల్పాన్ని, కళాకారుల నృత్యాలను చిత్రీకరించారు. బర్త్ డే సందర్భంగా ఎమ్మెల్సీ కవితపై ఉన్న అభిమానాన్ని రవీందర్ యాదవ్ చాటుకున్నారు. హైదరాబాద్ లోనూ పలు చోట్ల బర్త్ డే వేడుకలను రవీందర్ యాదవ్ అనుచరులు నిర్వహించారు. రాణిరుద్రమ లాంటి రాజసం ఎమ్మెల్సీ కవితదని ఈ సందర్భంగా కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మలి దశలో కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. తెలంగాణ బతుకమ్మను, సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని స్పష్టం చేశారు. నాడు ఎంపీగా, నేడు ఎమ్మెల్సీగా రాష్ట్రం అభివృద్ధి కోసం, ప్రజా సేవ కోసం నిరంతరం తపిస్తారన్నారు. ఆపద వస్తే ముందుండే వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని రవీందర్ యాదవ్ అన్నారు. కేసీఆర్ అడుగు జాడలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయగా రాణిస్తున్నారని స్పష్టం చేశారు.

# గ్రామాన్ని యుడిఎలో కలపాలని ఎమ్మెల్యేకు వినతి అందజేసిన మొండిగౌరెల్లి గ్రామస్తులు



**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** వడివడిగా అడుగులు వేస్తున్న ఫ్యూచర్ సిటీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో తమ గ్రామాన్ని కలపాలని కోరుతూ మొండిగౌరెల్లికి చెందిన గ్రామస్తులు పలువురు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని గురువారం తన నివాసంలో కలిశారు. అనంతరం ఎమ్మెల్యేకు వారంతా ఎమ్మెల్యేకు వినతి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ క్రమంలో గ్రామాలు అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో మొండి గౌరెల్లి గ్రామాన్ని తప్పకుండా కలపడంతో పాటు గ్రామం మరింత అభివృద్ధి చెందేలా సహకరిస్తామని ఎమ్మెల్యే వారందరికీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోలన్ బుచ్చిరెడ్డి, మేకల యాదగిరి రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, తాండ్ర రవీందర్, నక్క శ్రీనివాస్ , మాధం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల పైడిపల్లి నందు ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**కల్హే ర్ 13. ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మండలం ప్రాథమిక పాఠశాల పైడిపల్లి నందు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతిబాయి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు గా షిఫా, జిల్లా కలెక్టర్ గా సర్ఫారాజ్, జిల్లా విద్యాదికారి గా తౌసిఫ్, మండల విద్యాధికారిగా శివానంద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గా రమేష్, ఉపాధ్యాయులుగా స్వప్న, అక్షిత, వీరమని, ఉస్మ, స్వాతిక, మేఘన, హుమెర, మహావీన్, అనూష, శృతి,అయ్యన్, కిరణ్ , అరుణ్, రాజేష్, అరవెన్, సుశాంత్‌లు వ్యవహరించారు. పాఠశాలఉపాధ్యాయులుఅశోక్,లక్ష్మణ్పలువురుపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):** తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గురువారం మొల్ల విగ్రహానికి కుమ్మర సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుమ్మరి సంఘం పలువురు నాయకులు మాట్లాడారు. మొల్లమాంబ దేశం గర్వించదగ్గ మహిళల్లో మొల్ల ఒకరు అని కొనియాడారు. మొల్ల తెలుగు భాషలో మొదటిగా రామాయణ కావ్యాన్ని రచించడం తో అందరిలో విశిష్టమైన స్థానం సంపాదించుకున్నారని అన్నారు. మొల్ల చేసిన సేవలను స్మరించుకుంటూనే ఆమె జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా యువజన అధ్యక్షులు ఆడాల గణేష్, నాయకులు నడికుడి కృష్ణ, చంద్రయ్య, కొండాపురం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.ద

## నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్

**కల్హే ర్. 13. మార్చ్ ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలో గురువారం స్థానిక ఇన్స్పెక్షన్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని నారాయణఖేడ్లో వలస లు ఆపాలంటే ముఖ్యంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే అధిక నిధులు కేటాయించాలని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని తమ పార్టీకి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించడం పై అభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి అశోక్ తదితరు లు పాల్గొన్నారు.

## చతుర్దశి కాముని దహనం ఘనంగా హెూళీ పండుగ వేడుకలు



కల్హే ర్.13. మార్చ్. ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం ఊరు వాడ తేడా లేకుండా ప్రతి గ్రామంలో చతుర్దశి కామదానం నిర్వహించి ఉదయం రంగు రంగుల రంగవల్లితో పర్యావరణానికి హాని లేకుండా చిన్న పెద్ద తేడాలు లేకుండా కుల మతాలకు అతీతంగా గ్రామంలో ప్రజలు ఉదయం హెూళీ వేడుకలు జరుపుకున్నారు. రంగులు చల్లుకుంటూ వేడుకలో పాల్గొన్నారు. ఆనవాయితీగా వస్తున్న. కాముడి గుండు ఎత్తడంలో. మల్ల యోధులు. సాహస యువకులు పోటీ పడ్డారు ప్రతి గ్రామంలో హర్ష ఉల్లాసంతో పండుగ వాతావరణం నిర్వహించడం జరిగింది.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

**– బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**



చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):

యువత వ్యాపార రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు అనంత్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో యాక్సిస్ బ్యాంక్ పక్కన శ్రీధర్ గౌడ్ బాల్ రెడ్డిలు నూతనంగా ఏర్పాటుచేసిన ఆధ్యా చికెన్ సెంటర్ ను బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, గొల్లపల్లి మాజీ సర్పంచులు లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన చికెన్ అందజేయాలన్నారు. అలాగే నిర్వాహకులను బిజెపి యువనేత వైభవ్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అతిథులను నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, మల్లారెడ్డి, అభిషేక్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, జయ సింహా రెడ్డి, బలవంత్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి : కైతాపురం జితేందర్

శేరిలింగంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి):

కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని హఫీజ్ పేట్ కుమ్మర సంఘం అధ్యక్షుడు కైతాపురం వెంకటేష్ కోరారు.రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను గురువారం హఫీజ్ పేట్ గ్రామం, కుమ్మర బస్తీలో హఫీజ్ పేట్ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కైతాపురం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన గొప్ప కవయిత్రి, కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి ముల్లమాంబ 16వ శతాబ్దం కు చెందినదని అన్నారు. హైదరాబాదు లోని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని కానీ రాష్ట్ర వ్యాప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారి




కంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ కుమ్మర సంఘం నాయకులు సందపేట్ సత్తయ్య , కైతాపురం పాపయ్య , సందపేట్ సురేష్ , కైతాపురం కృష్ణ , సందపేట్ రాకేష్ , కైతాపురం కౌశిక్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల

చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):

మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ పేస్ 2 లో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల హాజరై మాట్లాడుతూ... మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలిపారు. దేశ జనాభాలో సగభాగం మహిళలు ఉన్న 33 శాతం రిజర్వేషన్ కూడా అమల్లోకి రాకపోవడం చాలా బాధాకరంగా ఉందని ప్రభుత్వాలు ప్రకటనలకే తప్ప మహిళలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందడం కోసము చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్భయ దిశ లాంటి ఎంతో కఠినమైన చట్టాలు వచ్చినా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని చట్టాలు పకడ్బందీగా అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఆడపిల్లలు చదువులో రాణించి ఈ సమాజాన్ని సమాజంలో మహిళలపై ఉన్న రుగ్మతలను రూపుమాపాలని తెలిపారు. దేశవ్యాప్తంగా 20 శాతం మహిళలు పౌష్టిక ఆహార లోపం వల్ల రక్తహీనతతో బాధపడుతున్నారని



ప్రభుత్వాలేమో నిత్యవసర వస్తువులు ధరలను పెంచుతూ పోతూ ఉంటే చాలీచాలని జీతాలతో కూలీలతో పేద ప్రజలు పేద మహిళలు పౌష్టికాహారాన్ని ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మహిళలు అందరు కలిసి కేకు కట్ చేసి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, మండల మహిళా సమాఖ్య నాయకురాలు వెంకటమ్మ, లలిత విజయమ్మ, రమాదేవి, వినోద, సుగుణమ్మ, అంజమ్మ, జయమ్మ యాదమ్మ, రాములమ్మ, చంద్రకళ బాబురావు, యాదగిరి, శ్రీకాంత్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు వ్యక్తికి ఏడేళ్లు జైలు శిక్ష రూ. 50వేల జరిమానా.

**– నాలుగు కేసుల్లో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు.అభినందించిన అధికారులు..**




సంగారెడ్డి, మార్చి 13, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం తంగాడపల్లి గ్రామానికి చెందిన నాగులపల్లి వీరన్న(42) అనే వ్యక్తికి గంజాయి సాగుచేసిన కేసులో గురువారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ జిల్లా సెషన్ జడ్జి కే జయంతి నిందితుడికి ఏడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానాను విధిస్తూ తీర్పును వెలువరించారు. 2020 సంవత్సరంలో తనగాడ పల్లి గ్రామంలో తన పంట పొలంలో ఇరవై ఒక్క గంజాయి మొక్కలను సాగు చేశారు. ఈ సమాచారం అందుకున్న సంగారెడ్డి స్టేషన్ సీఐ మధుబాబు గంజాయి మొక్కలను తొలగించి, స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. 2020 సంవత్సరం నుంచి నడుస్తున్న ఈ కేసులో గురువారం ఈ కేసులో తుది తీర్పును న్యాయమూర్తి వెలువరించారు. గంజాయి సాగు నిందితుడికి శిక్ష పడడంతో నిందితుడు నాగులపల్లి వీరన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సిహెచ్ రాములు జైలుకు తరలించారు. వరుసగా నాలుగు కేసుల్లో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టినటువంటి జె.మధు బాబు ఎక్సైజ్ సిఐని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమల హసన్ రెడ్డి తో పాటు డిప్యూటీ కమిషనర్లు హరికిషన్, కే ఏ బి శాస్త్రి అభినందించారు.

## హెూలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి..

- మద్యం సేవించి వాహనాలు నడపరాదు, బైకులపై పెద్ద శబ్దాలు చేస్తూ గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు..
- లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి.
- రంగుల హెూలీ మీ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**సంగారెడ్డి ,మార్చి 13, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లా ప్రజలు హెూలీ పండగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రకృతిలో లభించే, చర్మానికి, పర్యావరణానికి హాని కలిగించని న్యాచురల్ కలర్స్‌ను వినియోగించి, ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం, బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాల పై రంగులు, రంగు నీళ్ల చల్లకూడం వంటివి చేయకూడదు అన్నారు. బైకుల పై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలను తరుచూ గమనిస్తూ వారికి సరైన మార్గాలను నిర్దేశించాలన్నారు. యువత వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి మానుకోవాలని సూచించారు. హెూలీ పండగ సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ గారు వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని సూచించారు. ఈ హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని కోరుకుంటూ సిబ్బందికి, సంగారెడ్డి జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంశాలు తెలియజేశారు.

## భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ అమర వీరులను స్మరించుకుంటూ ఎస్ఎఫ్ఐ కూకట్ పల్లి మండలం భారీ ర్యాలీ

**బాలానగర్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :**

భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ అమర వీరుల త్యాగాలను స్మరించు కోవడానికి వారి విప్లవాత్మక భావజాలాన్ని గుర్తుచేసేందుకు ఎస్ఎఫ్ఐ కూకట్ పల్లి మండలం ఆధ్వర్యంలో ఒక భారీ ర్యాలీ నిర్వహించబడింది. విద్యార్థులు, యువకులు భారీగా పాల్గొని జైభగత్ సింగ్ నినాదాలతో ర్యాలీ గగనభేరి మోగించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్‌లు చూపిన త్యాగ మార్గం మనకెప్పటికీ ఆదర్శప్రాయమైనది. విద్యార్థుల హక్కుల కోసం, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడానికి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే విధంగా వీరి స్ఫూర్తిని మనం అనుసరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ కూకట్ పల్లి మండల అధ్యక్షుడు సందీశ్వర్, కార్యదర్శి సుబ్బు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రైవేటీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ ర్యాలీ ద్వారా విద్యార్థులు సామాజిక న్యాయం, లౌకికవాదం, సమాజవాదం సిద్ధాంతాలను పాటిస్తూ సమాజ మార్పు కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.




ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భగత, జిల్లా కమిటీ సభ్యులు శ్రీమాన్, కూకట్ పల్లి మండల్ కమిటీ సభ్యులు మహేందర్, ఆనంద్, మహేష్, ఆశిష్ రక్షిత్, మహేశ్వర్, వాసు, ప్రణయ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సరిహద్దు బోర్డులు ఏర్పాటు

**బాలానగర్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :**

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజల సౌకర్యార్థం, స్థానికులకు పోలీస్ స్టేషన్ సరిహద్దుల గురించి అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో బాలా నగర్ సిఐ నరసింహ రాజు పోలీసు స్టేషన్ అధికార పరిధిలను సూచించే బోర్డులను ఏర్పాటు చేశారు. గురువారం బాలానగర్ ఏసీపీ హనుమంతరావు చేతుల మీదుగా ఐడిపిఎల్ కూడలిలో ఈ బోర్డులను ప్రజల అవసరార్థం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఎస్సైలు రాంనారాయణ, సరళ, ఏఎస్ఐ ప్రభాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతరావు మాట్లాడు తూ,"ఈ నెట్వర్క్ ఏర్పాటుతో ప్రజలకు తమ ప్రాంతం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో తెలుస్తుంది. దీనివల్ల వారు తమ సమస్యలను సంబంధిత పోలీస్ స్టేషన్లో త్వరగా పరిష్కరించుకోవచ్చు" అని అన్నారు. అనంతరం సిఐ నరసింహారాజు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ స్టేషన్ పరిధి గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమన్నారు. దీనివల్ల నేరాలు తగ్గుతాయి, ప్రజలకు పోలీసులకు మధ్య సంబంధాలు మెరుగు పడతాయి అని పేర్కొన్నారు. ఈ బోర్డులపై పోలీస్ స్టేషన్ పరిధిలోని




ముఖ్యమైన ప్రాంతాలు, వీధులు, కూడళ్ల వివరాలతోపాటు పోలీస్ స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్లు సమకూర్చమన్నారు. ఈ బోర్డులు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు తెలిపారు. ఈ కార్య క్రమానికి స్థానిక ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి:సిఐ హనుమంతు



**రాయికోడ్ మార్చి 13 (ప్రజాజ్యోతి)**

రంజాన్ మాసం కొనసాగుతున్న దృష్ట్యా శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా ఏలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హద్నూర్ సర్కిల్ కార్యాల యంలో రాయికోడ్, న్యాల్కల్, జరా సంఘం ముస్లిం మరియు హిందూ సోదరులను ఆహ్వానించి ప్రెస్ మీటింగ్ గురువారం సీఐ హనుమంతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. అందులో భాగంగా నమాజు సమయంలో ఎక్కువ మంది ఉండడం ద్వారా సమస్యలు ఎదురుకోకుండా పోలీసు వారు మీకు ఎలాంటి సాయం చేయాలి అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సంఘటన లు జరిగితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, ఎలాంటి కార్యక్రమాలు చేసిన పోలీసు వారికి ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటూ నమాజ్ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ అలాగే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పోలీసులు, మత పెద్దల ద్వారా పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నారాయణ, నరేష్, గజిని తదితరులు పాల్గొన్నారు.

## భారత సెయిలింగ్ జట్టులో రిజ్వాన్, లాహిరి, వినోద్

- సింగపూర్ యూత్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ టోర్నీకి ఎంపిక




**ముషీరాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి) :**

రాష్ట్రం నుంచి అంతర్జాతీయ టోర్నీకి సెయిలర్లు ఎంపికవ్వడం పట్ల తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ యాట్ క్లబ్ డైరెక్టర్ సుహీమ్ షేక్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ సింగపూర్ యూత్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే భారత జట్టుకు హైదరాబాద్‌కు చెందిన రిజ్వాన్ మొహమ్మద్(పాట్టిగడ), లాహిరి కొమరవెల్లి (రసూల్‌పురా), వినోద్ దండు(నల్లగుట్ట) ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 14 నుంచి సింగపూర్ లోని నేషనల్ సెయిలింగ్ సెంటర్ లో జరిగే ఈ టోర్నీలో 25 దేశాల నుంచి 200 మంది పాల్గొంటుండగా రిజ్వాన్, లాహిరి గోల్డ్ ఫ్లీట్ కోసం ఎంపికయ్యారని చెప్పారు. ఈ ఇద్దరూ అండర్-15 ఆప్టిమిస్ట్ క్లాస్ బోట్స్ విభాగంలో పోటీ పడతారు. ఈ టోర్నీలో భారత టీమ్ మేనేజర్‌గా హైదరాబాద్‌కే చెందిన ధరణి లావేటి వ్యవహరించ నుందన్నారు.

## పెండింగ్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**– చేవెళ్ల ఎమ్మార్వో కి వినతి పత్రం ఇచ్చిన ఏబీవీపీ నాయకులు**




**చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):**

పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ జిల్లా చేవెళ్ల శాఖ ఆధ్వర్యం లో గురువారం ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న భోజన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని విశ్వ విద్యాలయ బడ్జెట్ మీదకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలన్నారు. టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదంలో వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, ప్రేమ్, ఆకాష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పిఎసి ఛైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతి నిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీల వాసులకు, పాత్రికేయ మిత్రులకు ఆత్మీయులకు హెూలీ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి ఛైర్మన్ ఆరెక పూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి ఛైర్మన్ ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ ప్రకృతి అనేక రంగులతో సింగారించు కునే సమయం, అదే వసంతోత్సవం హెూలీ పర్వదినం అని, హెూలీ మన జీవితాలలో ఆనంద పరిమళాలను ,సుఖ, శాంతి సౌభాగ్య విజయాలను నింపాలని మనసారా కోరుకుంటున్నాను అని,హెూలీ రంగుల వేదజల్లిక అని, సహజ సిద్ధ రంగుల ను వాడుతూ,అన్ని రకాల జాగ్రతలు పాటిస్తూ పిల్ల పాపాలతో కుటుంబ సభ్యుల మధ్య సుఖ సంతోషాలతో హెూలీ పండుగను జరుపుకోవాలని ప్రజలకు పిఎసి ఛైర్మన్ తెలియచేసారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేత

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 13**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 106 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కెలు, హాల్ టికెట్ కవర్లను బిసి వార్డెన్ ప్రణయ్ కుమార్, మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ జగన్, కేతావత్ రవితేజ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి 10 జిబి సాధించి మండలంలోని టాపర్ కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయు రాలు పద్మజ, ఉపాధ్యాయులు నరేందర్ సిద్దు మాధవ్ రాజు స్వప్న సునీత కవిత రాజేశ్వరి భబిత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలందరికీ పనులు కల్పించాలి

**– ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**– ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం**



**యాచారం, మార్చి 13 (ప్రజాజ్యోతి):**

గ్రామాల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులతో పాటు ఉపాధి హామీ పనుల్ని వేగవంతం చేయాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలందరికీ ఎండాకాలం దృష్ట్యా తేలికపాటి పనులు చూపాలని సూచించారు. పనిప్రదేశంలో మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనికోసం నమోదు చేసుకున్న కూలీలం దరికీ తప్పకుండా పనులు కల్పించాలని సూచించారు. కూరీలంతా ఉపాధి హామీపనుల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా నర్సరీలో పెరుగుతున్న మొక్కల శ్రద్ధ వహించాలని మొక్కలు ఎండిపోకుండా మూడు పూటలా నీళ్ళు అందించాలని సూచించారు. ప్రధానంగా గ్రామాల్లో వేసవి దృష్ట్యా మంచినీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఉపాధి హామీ ఇంజనీరు శివ శంకర్ రెడ్డి, ఏపీవో లింగయ్య, హౌజింగ్ ఎఈ రామచంద్రయ్య, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళల రక్షణ కోసం ఉన్న ప్రత్యేక చట్టాలను అమలు చేయాలి

**శేరిలింగంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి):**



మియాపూర్ డివిజన్లో స్టాలిన్ నగర్లో ఎఐఎఫ్డి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి భాగ్యమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప మాట్లాడుతూ ఎన్నికల హామీలో మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, మహిళలకు నెల కు 2500 ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు కేటాయించాలని. ఈ సృష్టి మీద మహిళా యొక్క ప్రాధాన్యత మహెూన్నతమైనది గొప్పది. దానిలో భాగంగానే మహిళలు ఒక శ్రమ కూడా చాలా విలువైనది. స్త్రీ,పురుషులతో సమానంగా శ్రమ పడుతుంది. అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు మహిళా సంక్షేమానికి కేటాయించాలి, లేనియెడల రాష్ట్రంలో ఉన్న మహిళా మహిళా శక్తులను ఏకం చేసి పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. అలాగే గృహహింస చట్టం 2005 నుండి మహిళా రక్షణ కోసం ఉన్న ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు తాండ్ర కళావతి, మహిళా సంఘం నాయకులు, జి శివాని, యం, రాణి, డి లక్ష్మి, లావణ్య, మొగులమ్మ, బస్తీ స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెనుప్రమాదం విద్యుత్ స్థంభాన్ని డీ కొట్టిన గ్యాస్ సిలిండర్ల లారీ

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .13 .(ప్రజాజ్యోతి)..**




బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి మల్లికార్జున్ కాలనీలో గురువారం పెను ప్రమాదం తప్పింది.కాలనీలో గల విద్యుత్ స్తంభాన్ని గ్యాస్ సిలిండర్ల తో వెళ్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యం తోపాటు విదుత్ అధికారుల నిరాలక్షంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ గతంలో పెద్దగ స్పార్క్లు వచ్చి విద్యుత్ వైర్లు తగిపడ్డాయి మాటలు సిలండలకు అంటుకుంటాయనే బయంతోపాటు కరెంట్ షాక్ సంభవిస్తూఅందనే భయంతో లారీ డ్రైవర్ లారీ నుండి దూకి దురనగా వెళ్ళిపోయాడు అదే సమయంలో పాటశాల విద్యార్థులు ఇటు వైపుగా వెళ్తున్నారు కానీ ఈ సమయంలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగే సమయంలో జరిగిన సమయంలో రోడ్డుపై ద్విచక్ర వాహన దారులు పాదాచార్యులు విద్యార్థులు నడుచుకుంటు వెళ్తున్నారు.విద్యుత్ స్తంభానికి లారీ ఢీ కొట్టిందని స్థానికులు అందించిన సమాచారం మేరకు స్థానిక సంబంధిత విద్యాశాఖ అధికాబులు అక్కడికి వెళ్లి వెంటనే ఆప్రాంతంలో విద్యుత సరఫరా నిలిపివేశారు దీంతో అణ్డరు ఊపిరి పీచుకున్నారు, ఈక్రమాములో విద్యుత్ పునరుద్ధరన్ పనులు చేపట్టిన అధికారులు లారీ డ్రైవర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయకుండా చూసి చూడనట్లు వ్యవహరించినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ విషయమై సంబందిత అధికారులు లారీ డ్రైవర్ పై ఎలాంటి చర్యలు తీసు కుంటారు వేచి చూడాలి. కాగా ఈ గ్యాస్ సిలిండర్ల గోదాం జెనాలు నివసించే ప్రాంత లో ప్రమాదకరంగా ఉందని సంబంధిత అధికారాలకు ఫిర్యాదులు చేసిన అధికారాలుంబ్ పటించుకోవడం అని స్థానికులు అవేధ వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ( ప్రజాజ్యోతి)**



హెూలీ పండుగ ప్రేమకు, సమానత్వానికి ప్రతీకని,ఈ రంగుల పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించేలా మారాలని, ఈ పండుగను ఆనందంగా, భద్రతతో, సంప్రదాయాలను పాటిస్తూ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లా ప్రజలు, తమ కుటుంబ సభ్యులు సంతోషంగా, ఆరోగ్యంగా, సురక్షితంగా హెూలీ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలు హెూలీ ఆడిన తదుపరి బావులు, వాగులు, చెరువులు, గోదావరిలో స్నానాలకు వెళ్ళొద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లితండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.

# ధర్మ పరిరక్షణ కోసమే పాదయాత్ర మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానంద గిరి

**- భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ**

**- హద్నూర్ చేరిన రథయాత్ర**

జహీరాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ మండల న్యాల్ కల్ విశ్వ మానవ ధర్మ పరిరక్షణ కోసమే పాదయాత్ర పల్లకి సేవ (రథయాత్ర) నిర్వహిస్తున్నట్లు బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ మహంత్ సిద్ధేశ్వరానందగిరి మహరాజ్ పేర్కొన్నారు. దత్తగిరి మహారాజ్ 46 వార్షిక అమర తిథి సందర్భంగా ఈనెల 10న బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ భజన సంకీర్తనలు, కోలాటాల మధ్య కొనసాగుతుంది. గురువారం 4 రోజు ఉదయం మహాబత్ పూర్, నుంచి బయలుదేరి రాయికోడ్ క్రాస్ రోడ్, శంశోద్దీన్ పూర్, మిర్జాపూర్, ముంగి, రుక్మాపూర్ మీదుగా హద్నూర్ గ్రామానికి చేరుకుంది హద్నూర్ గ్రామస్తులు మహిళలు నిండు కలశాలతో పాదయాత్ర నిర్వాహకులకు, భక్తులకు సన్నాయి మేళాల,



డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో విశ్వ మానవ ఆధ్యాత్మిక ధర్మ సభలు ముంగి ఆదిలక్ష్మి, న్యామతాబాద్ దత్తగిరి ఆశ్రమాల పీఠాధిపతి దేవగిరి మహారాజ్, విశ్వగిరి మహారాజ్, నందిని గిరి మాత ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, ఎం. రాజ్ కుమార్, బి.విజయ్ కుమార్, గోపాల్ రెడ్డి, సంగారెడ్డిలు భక్తులకు ఏర్పాటు చేశారు.

# కార్మికులను పట్టించుకోని కేంద్ర రాష్ట ప్రభుత్వాలు

**- కార్మికుల సమస్యలపై ఉద్యమించాలి**

**- సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు**

జహీరాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, కార్మికుల సమస్యలను కనీస వేతనాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఈ సమస్యల పై, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై నిరంతరం సీఐటీయూ కార్యకర్తలు ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాలని సిఐటి యు జిల్లా కార్యదర్శి సాయిలు పిలుపునిచ్చారు. ఈరోజు శ్రామిక్ భవన్ లో జరిగిన సిఐటియు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను పట్టించుకో కుండా కనీస వేతనాల ను అమలు చేయకుండా కొత్తగా లేబర్‌కోడ్లు తేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేత నాలు పెంచకుండా కొత్త జీవోలను సవరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు కార్యకర్తలు ఉద్యమించాలని అన్నారు.



తక్షణమే కనీస వేతనం సవరణలు చేసి కనీస వేతనం 26,000 ఉండే రకంగా నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దొంగ చాటున అమలు చేయాలని చూస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను పరిరక్షించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్, మండలాల, రంగాల నాయకులు నరసయ్య గౌరమ్మ నరేష్ జగదాంబ ఆనంద్ సత్యన్నా రెహనా తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి

నారాయణఖేడ్:

హెూలీ పండుగను శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి ప్రజలకు సూచించారు. గురువారం పోలీస్ స్టేషన్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెూలీ పండుగ ఉల్లాసంగా సాగాల్సిందిగా, కానీ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలు జరగకూడదని హెచ్చరించారు. రంజాన్ మాసం శు క్రవారం రోజున పండుగ రావడంతో శాంతియుతంగా ఎవరి మనో భావాలు కించపరచకుండా పండుగను జరుపుకోవాలని కోరారు. అన వసరంగా ఇతరుల పై బలవంతంగా రంగులు వేసేందుకు ప్రయత్నిం చవద్దని, మద్యం సేవించి అల్లర్లు సృష్టించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజల ను ఆయన కోరారు. పండుగ సందర్భంగా పట్టణంలోని ముఖ్య మైన ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.




ప్రజలంతా హెూలీని కుటుంబ సభ్యులతో సురక్షితంగా, సద్భావంతో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీని వాస రెడ్డి, ఎస్సై శ్రీశైలం, వివిధ పార్టీ చెందిన నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఒంటెద్దు పోకడ

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి వైఖరిని చూసి ఆయా గ్రామాలలో రెండు వర్గాలుగా అవుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేవలం ఒక వర్గానికి మాత్రమే అవకాశాలు కల్పిస్తున్నారు. అందుకు నిదర్శనం బొడ్మట్ పల్లి గ్రామం ఈ గ్రామంలో ఒక వర్గానికి మాత్రమే అవకాశం కల్పిస్తూ మరో వర్గాన్ని దూరం పెడుతున్నారు. అందరినీ కలుపుకొని పోయే మండల అధ్యక్షులే ఇలా చేస్తే ఎలా అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు , కార్యకర్తలు అంటున్నారు.ఇలా చేయడంవల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి పెద్ద నష్టం వాటిల్లె అవకాశం ఉందని భావిస్తున్నారు. గురువారం బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరి గోడ భూమి పూజ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కు ఎటువంటి సమాచారం ఇవ్వక పోవడం అంతే కాకుండా పాఠశాల ఉపాద్యాయులను అప్పటికప్పుడు పిలవడం వీరి అలసత్వానికి నిలువెత్తు నిదర్శనం అని అని అంటున్నారు. ఇరువర్గాలను కూర్చోబెట్టి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం వెతికే అధ్యాక్షులే ఇలా చేస్తే ఎలా అని అంటున్నారు.అలాగే మండల సీనియర్ నాయకులను గాని కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని పిలవకుండా తనకు నచ్చినట్టు తనకు సంబంధించిన వర్గాన్ని మాత్రమే పిలుచుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది ఇలానే ఉంటే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకొని వారిని ఆదుకుంటామని వారు అంటున్నారు. కానీ టేక్మాల్ మండలంలో మాత్రం పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా మండల పాలన కొనసాగుతుందని అన్నారు. ఓడెక్కేదాకా ఓడమల్లప్ప ఓడ దిగాక బోడ మల్లప్ప అన్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ పాలన ఉందని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు అంటున్నారు.

## జోగిపేటలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**–కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు**



అందోలు, మార్చ్13 (ప్రజాజ్యోతి):

తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు జోగిపేటలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఎమ్మెల్సీ కవిత జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు జోగిపేట పట్టణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం, నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్‌లు మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా మన బతుకమ్మ పండుగకు గుర్తింపు తెచ్చిన తెలంగాణ ఆడపడుచు కవితక్క అని తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జాగృతిని ఏర్పాటు చేసి, యావత్ తెలంగాణ మహిళా జాతిని మేలుకొలుపి తెలంగాణ ఉద్యమానికి చేయూత అందించారని గుర్తు చేశారు. కవితక్క మంచి ఆరోగ్యం తో ఉండాలని మున్ముందు తెలంగాణ అభివృద్ధి కొరకు ఆమె ఉన్నత పదవులు అదిష్టించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మహేష్ యాదవ్, బిర్ల.శంకర్, నాయికొటీ అశోక్, ఊస నాగరాజు, దాసరి దుర్గేశ్, కరుణాకర్, పరిపూర్ణం, దిలీప్ జైన్, శంకర్ రావు, రఫిక్, బలరాం, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రాథమిక పాఠశాల వెల్లియి ఈ స్వయం పరిపాలన

**- ముఖ్య అభిథిగా విచ్చేసిన మాజి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం బుచ్చయ్య**



జహీరాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండలంలోనే వెల్తాయి ప్రాథమిక పాఠశాల ఈ గురువారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగ జరుపు కున్నారు ముఖ్య అఆధిగ విచ్చేసిన మాషి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం బుచ్చం మంట్లాడుతు విద్యార్థులు. చిన్నప్పటి నుండి తరున్ని ఎన్నుకొని దాన్ని సాదించడానికి ప్రయత్యోలు చెయ్యాలని అన్నారు. విద్యార్థులు కనపర్చిన ప్రతిభను కొనియాడారు. ప్రధానో పాధ్యాయులు ఎస్. రవికుమార్ మాట్లా – డుతు కష్టంతో కాకుండ ఇష్టంతో చదివితే విజయం సాధిస్తాన్ అన్నారు. కార్యక్రమంలో ఎజ్యంగా జన్వంతి యం.ఇఒగా నందిని డి.ఇ.ఒ ప్రహర్ష పి.ఇ.టిగా వంశి, ఆర్యాన్ ఉమెధ్యాయులుగాను భవాణి.. ఇందు అవంతో, స్వరాజన అర్విత, కృప, సోసియ, మహేర కావేరి, క్రిష్ణవే, నవజాఫీ కార్తిక్ నాగారాజ్ మహేశ్లు సాక్షాన్యరు అనంతరం ఏర్పాటు చేసిన సభలో విద్యార్థం అతుభవాలు సాస్యలత కార్య క్రమాలు ఏర్పాటు చేశారు, మంచి ప్రదర్శన కనపర్చిన ఎతికి బంక్రమ తులు అంది వ్యడం జరిగింది. 4వ తరగతి వారు 5 వతరగతి వారికి 5 ఏ తరగతి ఎరరు 4న తోగతులకు అన్నమతులు అందించుకున్నాను. ఈ కార్యక్రమంలో ఏఏపి చైర్మెన్, ఆజయ బేగం. ఉపాధ్యాయులు సాయిలు, మాధవి., నాగేన్, నాగిరెడ్డి హరినాథ్ వంటమనుషులు స్కావెంజర్లు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.

**– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్**



నారాయణఖేడ్

పట్టణంలోని గురువారం స్థానిక ఐబిలో గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలని నారాయణఖేడ్లో వలసలు ఆపాలంటే ముఖ్యంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే అధిక నిధులు కేటాయించాలని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని తమ పార్టీకి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించడంపై అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్బెంద ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల



నారాయణ్ ఖేడ్ మార్చి 13(ప్రజాజ్యోతి)

నారాయణ్ ఖేడ్ మండల పరిధిలోని అబ్బెంద ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు అధికారులుగా డిఈవోగా ముస్కాన్, ఎంఈవోగా నిఖిల్ ప్రధానోపాధ్యాయునిగా ఫైజాన్ ఖాన్ విధులు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు శివకుమార్ స్వామి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...నిజజీవితంలో ఉపాధ్యాయులుగా మారాలని చెప్పారు. మంచిగా చదివి మంచి ఉద్యోగాలు చేయాలను చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా ప్రజలందరికీ హెూళి పండుగ శుభాకాంక్షలు

**– ప్రజా జ్యోతి జర్నలిస్టులు**

గద్వాల( ప్రజాజ్యోతి)మర్చి 13:



జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరికీ హెూళీ పండుగ శుభాకాంక్షలు మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి. ఎదుటివారి మనో భావాలు దెబ్బతి నేలా ఇబ్బంది కలిగించవద్దు, ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల్ జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ భీమరాయుడు, అలంపూర్ కాంసెన్సీ రిపోర్టర్ గోపాల్, అలంపూర్ మండలం రిపోర్టర్ ఆశన్న.

# ప్రమాదపుటంచుల్లో భూగోళంలో మానవజాతి

**– ప్రపంచ పర్యావరణ సంస్థ**

**– పర్యావరణ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ సిహెచ్ భద్ర**

కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చ్ 13



హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని దేవులపల్లి గ్రామంలో ఎంపీపీ పాఠశాల రూములను ఇనుప గేట్లను ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రాంగణంలో విద్యార్థుల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేపించి వారితో మొక్కలు నాటించారు ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పర్యావరణ నేత డాక్టర్ సిహెచ్ భద్ర హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లోకానికి ప్రపంచానికి చాటి చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తు ఉండన్నారు. ప్రతి ఒక్కరం మన దైనందిన జీవితంలో ప్రకృతి కోసం జీవించాలి,ప్రకృతిలోనే జీవించాలి. ప్రకృతిని సంరక్షించుకోవాలి అని పిలుపునిచ్చారు. గత 12 సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఏ కార్యక్రమం నిర్వహించిన నేను పాల్గొంటూ యువతకు విద్యార్థులకు నిజమైన దేశభక్తి దైవభక్తి పర్యావరణాన్ని పరిరక్షించు కోవడంలోనే ఉందని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సంస్థ ప్రతినిధులు హరీష్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలల్లో వివిధ కళాశాలలో వివిధ గ్రామాలలో సి ఎస్ ఆర్ నిధులతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ముఖ్యంగా దేవులపల్లి గ్రామంలో ఉన్న పాఠశాలకు అదనపు తరగతి గదులను నాలుగు నిర్మించాం కానీ వాటి అన్నిటికీ భిన్నంగా ప్రపంచ పర్యావరణ సంస్థ కేవలం ఒక్కరోజు కార్యక్రమం నిర్వహించడం ప్రతిరోజు ప్రతి విద్యార్థికి పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు కార్యక్రమంగా మా సంస్థ భావిస్తుంది మా సంస్థ ఉద్యోగులు మా సమస్య డైరెక్టర్లు తప్పకుండా ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలకు మా వంతు తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందని ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని ముందు ముందు మరింత పెద్ద ఎత్తున పర్యావరణ పరిరక్షణ కోసం యువత విద్యార్థులు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణాన్ని పరిరక్షిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు

# రాయికోడ్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**– విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి బోధన.**

నర్వ మార్చి 13 ప్రజా జ్యోతి




నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామ యుపీఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. కలెక్టర్ సాయి గణేష్, డీఈఓ సందీప్ కుమార్, ఎంఈఓ జి మానస, కాంప్లెక్స్ హెచ్ఎం లోకేష్, హెచ్ఎంగా హర్షవర్ధన్‌లు వ్యవహరించారు. పాఠాలు బోధించి ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల్ హెన్నా, ఉపాధ్యాయినిలు రాధా, రాణి, నర్మద, కవిత విద్యావాలంటీర్లు వసీమా, ఎన్ నర్సింలు విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రంగురంగుల హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్న అంతక పేట విద్యార్థులు

హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):



అంతకపేట ప్రభుత్వ పాఠశాలలో గురువారం రంగురంగుల ముందస్తు హెూలీ పండుగ సంబరాలు నిర్వహించారు. హెూలీ పండుగ యొక్క విశిష్టత గురించి ప్రాథమిక పాఠశాల అంతక పేట ప్రధానోపాధ్యాయుడు బానోతు మోహన్ నాయక్ వివరిస్తూ సృష్టిలోని ప్రకృతి సిద్ధమైన మోదుగు చెట్టు చాలా రకాలుగా మనకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదుగు ఆకులతో చేసిన విస్తరాకుల్లో భోజనం చేయడం ఆరోగ్యానికి మంచిదన్నారు. అలాగే మన పూర్వీకులు శివరాత్రి పర్వదినాన పరమశివుడికి ఇష్టమైన పువ్వు మోదుగు పువ్వు ప్రీతిపాత్రమైనదని మోదుగ పువ్వు ఎర్రగా అందమైన, పూల గుత్తులతో మోదుగు చెట్టు చూడడానికి ఎంతో అందంగా ఉండటమే కాకుండా మోదుగు పువ్వులను అగ్నిపూలు అని కింశుక వృక్షం అని కూడా పిలుస్తారన్నారు. మోదుగు పూలు చిలుక ముక్కు లాగా కొక్కెంలా ఉండే నారింజ వర్ణంలో చాలా అందంగా ఉండి చూపర్లను కనువిందు చేస్తాయన్నారు. మోదుగు పూల ముప్పోడిని ఉపయోగించి రంగులతో విద్యార్థుల ఎంత సంతోషంగా హెూలీ ఆడారన్నారు. ఈ మోదుగ పువ్వులను, ఆకులను అనేక పూజా కార్యక్రమాల్లో ఉపయోగిస్తూ నైవేద్యం చేస్తారని ఈ చెట్టు యొక్క బెరడును ఎండబెట్టి దానిని హెూమాలలో ఉపయోగిస్తారన్నారు. ఈ బెరడు ని కాల్చి ఇంట్లో ఉంచడం ద్వారా చెడువాసన మరియు దుర్గంధము పోగొట్టవచ్చు చెట్టు యొక్క కలపను ప్యాకేజీ బాక్సులలో తయారీలో కూడా ఉపయోగిస్తారని రసాయనాలు కలిపినటువంటి రంగులను వాడుతూ హెూలీ ఆడితే మన ఆరోగ్యానికి మన శరీరానికి హానికరం కావున విద్యార్థులకు ఈ మోదుగు పువ్వు గురించి తెలియజేయాలని ఉద్దేశంతోటి మా పాఠశాలకు దూరంగా ఉన్నప్పటికీ గుట్టమీదికి వెళ్లి పువ్వులను తీసుకువచ్చి పిల్లలతో కలిసి హెూలీ సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ హెూలీ సంబరాల జరుపుకునే సమయంలో మా పాఠశాల ఉపాధ్యాయ బృందం మధుసూదనాచారి, రమాదేవి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక, స్కావెంజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ గుప్తాను కలిసిన పెద్దమ్మతల్లి దేవాలయం నిర్వాహకులు

**- దేవాలయ నిర్మాణానికి 51000 అందజేస్తానని మాట ఇచ్చిన నవీన్ గుప్తా**



శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 13:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పెద్ద గొట్టి ముక్కల గ్రామంలో నిర్మించ తలపెట్టిన పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి గాను తన వంతు సహాయాన్ని తప్పకుండా అందిస్తారని శివ్వంపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి ప్రవంతి నవీన్ గుప్తా, గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మిస్తున్న నిర్వాహకులు ప్రవంతి నవీన్ గుప్తా స్వగృహానికి గురువారంనాడు వచ్చి విరాళం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.వారు అడిగిన వెంటనే ప్రవంతి నవీన్ గుప్తా,కాదనకుండా భక్తి భావమే తమకు అదృష్టమని అప్పటికప్పుడే 51 వేల రూపాయలు త్వరలో అందజేస్తానని, పెద్దమ్మతల్లి దేవాలయం నిర్వాహకులకు మాట ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దగొట్టిముక్కల గ్రామ నాయకులు, గ్రామస్తులు, ప్రవంతి నవీన్ గుప్తా,ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవంతి నవీన్ గుప్తా మాట్లాడుతూ తనకు తోచిన విధంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నానని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలకు తన వంతుగా తోచిన విధంగా విరాళాలు అందజేస్తున్నానని అన్నారు.తన వద్దకు ఎవరు వచ్చినా సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలలో ఆపదలో ఉన్నట్లు తెలిస్తే సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం తరపున పెద్ద గొట్టిముక్కుల గ్రామస్తులు ప్రవంతి నవీన్ గుప్తాను ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గోపాలమిత్ర మార్గాడి వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సహచర ఉద్యోగులు

**- ఉమ్మడి జిల్లా ఉద్యోగులు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత**



శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 13:

ఉమ్మడి జిల్లాలోని సిద్దిపేట మండలంలో పశుసంవర్ధక శాఖలో గోపాలమిత్రగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన మార్గాడి వెంకట్ రెడ్డి, కుటుంబాన్ని గురువారం నాడు సిద్దిపేట మెదక్ సంగారెడ్డి జిల్లాలకు చెందిన గోపాలమిత్ర ఉద్యోగులు పరామర్శించి అధైర్య పడవద్దని ధైర్యం కల్పించారు. పశుసంవర్ధక శాఖలో గోపాల మిత్రుడిగా చక్కని విధులు నిర్వర్తించిన మార్గాడి వెంకటరెడ్డి,ఈరోజు మనందరిలో లేకపోవడం చాలా బాధాకరమని మెదక్ జిల్లా గోపాలమిత్ర అధ్యక్షులు పల్లెపాటి అశోక్ ,మాట్లాడుతూ విచారణ వ్యక్తం చేశారు.మృతుడు మార్గాడి వెంకటరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం కూడా ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ఉమ్మడి మెదక్ జిల్లా తరఫున బాధిత కుటుంబానికి లక్ష రూపాయలు. ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని పల్లెపాటి అశోక్, తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గోపాల మిత్ర అధ్యక్షులు సింగం రాజు యాదవ్,రాష్ట్ర సలహాదారులు శ్రీరాములు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు పల్లెపాటి అశోక్, మెదక్ జిల్లా సలహా దారులు సారా రామస్వామి, సూపర్వైజర్ అబ్దుల్ సత్తార్, గోపాల మిత్రులు గౌరీ శంకర్, కే చంద్రశేఖర్, ఆంజనేయులు, ఎస్ శ్రీనివాస్, కృష్ణ, దేవరాజ్, తిరుపతిరెడ్డి, నర్సింలు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్స్ సీఎంఆర్ రైస్‌ను వెంటనే ప్రభుత్వానికి చెల్లించాలి



**- రైస్ మిల్లర్స్ ను ఆదేశించిన జిల్లా ఆదరణ కలెక్టర్ లింగ్యా నాయక్**



వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13(ప్రజాజ్యోతి):

సీఎంఆర్ రైస్ ను వెంటనే ప్రభుత్వానికి చెల్లించాలని జిల్లా అదన కలెక్టర్ లింగా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ తోపాటు పౌరసరఫరాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో ఖరీఫ్ 2024-25కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యమును వెంటనే ప్రభుత్వం నకు చెల్లించాలని ఆదేశాలు జారచేయటం జరిగినది. సీఎంఆర్ డెలివరి చేయనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ధాన్యంను పక్కదారి పట్టించిన వారి పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఖరీఫ్ 2024-25 సీజన్‌లో పాల్గొన్న మిల్లర్స్ అందరు వరిధాన్యంనకు తప్పనిసరిగా బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఇస్తూ, బ్యాంక్ గ్యారంటీ ఇవ్వని వారికి తదుపరి సీజన్ లో వరిధాన్యం అలాట్ మెంట్ చేయబడదని తెలియ చేయటం జరిగింది. ఈ సమావేశంలో పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, డి.ఎం. వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్త, జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొనటం జరిగింది.

# నల్లకుంట 21 వార్డులోని డ్రైనేజీ పై ఉన్న కల్వర్టు డ్యామేజ్ పై ఫిర్యాదు



గద్వాల మార్చి 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట 21 వార్డులో డ్రైనేజీ పై ఉన్న కల్వర్టు సగభాగం డ్యామేజ్ అయినది. మోటార్ సైకిల్, వివిధ వాహనాలు, సైకిళ్లు, సైకిళ్ల పై స్కూలు పిల్లలకు ఇతర వాహన దారులకు ఈ యొక్క డ్రైనేజీ కల్వర్టు డ్యామేజ్ వలన ప్రయాణికులకు ,ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. కూలి పోయే ప్రమాదం ఉన్నందున పిల్లలకు కూడా ప్రమాదం జరిగే సూచనలు ఉన్నవని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ యొక్క డ్రైనేజీని పై ఉన్న కల్వర్టును పూర్తిగా నిర్మాణం చేయాలని కమిషనర్ దృష్టికి నల్లకుంట వీధి పెద్దలు, నల్లకుంట 21 వార్డు మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేశు, తదితరులు కోరారు. వీరితో పాటు వార్డు పెద్దలు ,రైల్వే పాషా,మంగలి బుచ్చన్న, మ్యాదరి శేషన్న , వాషీము, మోటార్ మెకానిక్, మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చి ఇట్టి కల్వర్టును త్వరలో పూర్తిగా నిర్మాణం చేయాలని కమిషనర్‌ని కోరడం జరిగినది తెలిపారు.

# గురుకుల మైనార్టీ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం




హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ గురుకుల మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంకు గాను 5వ తరగతి, ఖాళీగా ఉన్న 6,7,8 తరగతులకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఇసి, హెచ్ఈసి కోర్సుల ప్రవేశంకు ఆన్ లైన్‌లో దరఖాస్తు నమోదు చేసుకోవాలని తెలిపారు. మైనారిటీ విద్యార్థులు, వారి వారి రిజర్వేషన్ల ప్రకారం అన్ని మతాల వారికి అవకాశం ఉన్నందున ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్య, హాస్టల్ సౌకర్యం కల్పించ బడుతుందన్నారు. వివరాలకు 799 5057876,9618142493,9177362524,9959113694 ఫోన్ నెంబర్‌లకు సంప్రదించాలని సూచించారు.

# ఇంజనీర్ కళాశాల ఏర్పాటుకు స్థలం పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి



హుస్నాబాద్, మార్చి 13 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణ పరిధిలో కొత్తగా శాంక్షన్ అయిన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు 10 నుండి 15 ఎకరాల భూమి కోసం హుస్నాబాద్ పట్టణ పరిధిలో పలు ప్రాంతాలను గురువారం శాతవాహన యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ తోకలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉమ్మాపూర్ గ్రామ శివారులోని మహాసముద్రం గండి సమీపంలో గల ప్రభుత్వ స్థలం, జిల్లెలగడ్డలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సిల్ పాఠశాల పక్కన గల ప్రభుత్వ స్థలం, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గల స్థలాలను పరిశీలించారు. వీటిలో అనువైన స్థలం ఎంపిక చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, తహశీల్దార్ రవీందర్ రెడ్డి, యూనివర్సిటీ బృందం తదితరులు ఉన్నారు.

## అగ్నివీరులకు దరఖాస్తు

– జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్, ట్రేడ్స్మన్ విభాగంలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

– రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీలా చంద్రం



రాయపోల్ మార్చి 13 ప్రజా జ్యోతి:

భారత సైన్యంలో 2025-26 సంవత్సరానికి అగ్నివీర్ విభాగం లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయిందని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ (రిటైర్డ్ ఆర్మీ) నీల చంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నివీర్ విభాగం లో జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్, ట్రేడ్స్మన్ విభాగంలో పోస్టులు భర్తీ చేయనున్నట్లు సికింద్రా బాద్ ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రక టనలో తెలిపింది. అని అన్నారు. ఈనెల 12 నుంచి ఏప్రిల్ 10 మధ్య ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జూన్లో ఆన్లైన్లో పరీక్ష ఉంటుంది. దరఖా స్తుదారులు తమ అర్హతలను బట్టి ఏవైనా రెం డు కేటగిరీలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. 2004 అక్టోబర్ 1 నుంచి 2008 ఏప్రిల్ 1న మధ్య జన్మించిన పెళ్లికాని పురుషులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. నియామక ప్రక్రియ పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా జరుగుతుందని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి విధి నిర్వహణలో బాధ్యత కల్గి ఉండాలి

-బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శిలకు ఘన సన్మానం

-ఎంపీడీవో విశ్వ ప్రసాద్

తాండూర్ మార్చి 13 ప్రజా జ్యోతి:-

ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఉద్యోగులందరికీ కూడా బదిలీ తప్పనిసరని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ చెప్పారు. గురువారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తాండూరు మండల పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీవో గుర్తు చేశారు. తాండూరు మండల పరిషత్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళ్లడంతో ఎంపీడీవో విశ్వప్రసాద్ సమక్షంలో అందరిని సన్మానించి అభినందించారు. అదేవిధంగా వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లి మండల పరిషత్ లో విధులు నిర్వహించిన సుశీల్ తాండూర్ మండల పరిషత్ కు బదిలీపై రాగ, కోట బాస్ పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన లాలప్పను తాండూర్ మండలానికి చెందిన




పంచాయతీ కార్యదర్శులు ఘనంగా నిర్వహించి శుభకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగంలో స్థిరంగా ఒకే స్థానంలో విధులు నిర్వహించే అవకాశం ఎవరికీ కూడా లేదని చెప్పారు. బదిలీపై వెళ్లిన స్థానంలో బాధ్యతగా విధులు నిర్వహిస్తే అంతకంటే గొప్ప అవకాశం మరేదిలేదని చెప్పారు ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు పట్వారి ఆనంద్ రావ్, ఇస్మాయిల్, రాములు, పక్రోజి, వీరప్ప, బాలకృష్ణ, భవాని, అంబిక, శ్రావణి, సరితా , శివాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం ప్రమాదం అంచున విద్యుత్ తీగలు

-పట్టించు కొని అధికారులు

తాండూర్ మార్చి 13 ప్రజా జ్యోతి :-

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం సంకిరెడ్డి పల్లి గ్రామ సమీపంలోని ఓ రైతు పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉందని సమీప పొలాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంకిరెడ్డి పల్లి గ్రామం మీదుగా సరఫరా చేసే 11 కేవి విద్యుత్ వైర్లు పొలంలో వ్రేలాడుతున్నాయని జిన్గుర్తి గ్రామానికి చెందిన రైతులు రాంచందర్, పద్మమ్మ గౌడ్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పొలం వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్ నియంత్రణ ట్రాన్స్ఫార్మర్ వద్ద భద్రతపరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందిగా ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని పేర్కొన్నారు. ప్రమాదం జరిగితే కానీ స్పందించరా అంటూ విద్యుత్ శాఖ అధికారుల తీరుపై



రైతులు ప్రశ్నిస్తున్నారు.

# దళిత స్పీకర్ పై కక్ష కట్టిన బిఆర్ఎస్. పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి.

– కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సామాజిక న్యాయాన్ని జీర్ణించుకొని కల్వకుంట్ల కుటుంబం.

ధారూర్ మార్చి 13(ప్రజా జ్యోతి)

తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ సీట్లో కూర్చోవడం పట్ల బిఆర్ఎస్ పార్టీ కక్ష కట్టిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి అన్నారు.గురువారం నాడు అసెంబ్లీ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మాటలు బిఆర్ఎస్ పార్టీ అహంకారానికి నిదర్శనం అని అయన అన్నారు. నాడు ప్రతిపక్ష నేతగా బట్టి విక్రమార్క ఉంటే మా కాంగ్రెస్ ఎమ్మెల్యే లను పార్టీ పిరాయింపులకు ఆజ్యం పోసి నాడు బట్టి విక్రమార్క ని దళితుడని అవమానించారు. సభలో కీలక పదవు లైన స్పీకర్, ఉప ముఖ్య మంత్రిగా దళితులు ఉన్నారని అహం కారంతో కేసీఆర్ సభకు రాకుండా అహం కారంతో కొనసాగు తున్నారని బిఆర్ ఎస్ పార్టీ తెలంగాణా సమాజా ని కి బహిరంగగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేపు ప్రభుత్వ ధిష్టి బొమ్మలను కలిస్తే అడ్డుకుంటామని పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి.అన్నారు.



# నూతన చెక్ డ్యామ్ ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి.

– పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు అన్యాయం జరిగింది.

– గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 13

వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామ శివారులో హల్దీ వాగు వద్ద నూతనంగా నిర్మించిన చెక్ డ్యామ్ ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి ప్రారంభించారు. జల సంరక్షణ పథకం ద్వారా సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్ ని వారు ప్రారంభించారు. 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతుల కల నెరవేరిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. 10 ఏళ్ల పాలనలో రైతులను పట్టించుకోలేదని ఈ సందర్భంగా వారు విమర్శించారు. రైతుల సంక్షేమమే జయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, రాష్ట్ర ఫిషర్ మన కార్యదర్శి తలారి మల్లేష్, మంగళపర్తి మాజీ సర్పంచ్ రామకృష్ణ, తాసిల్దార్ కృష్ణ, స్వచ్ఛంద సంస్థ మల్లికార్జున్, బాలరాజు, ఇరిగేషన్ డి రాజేందర్ ఇతర గ్రామాల రైతులు పాల్గొన్నారు



# కేసారం గ్రామంలో 55 మంది దళిత, బలహీన వర్గాలు70ఏండ్లుగా 220ఎకరాలలో సాగులో ఉన్నారు

మోమిన్ పెట్ మార్చ్ 13( ప్రజా జ్యోతి )

ప్రభుత్వం వెంటనే పట్టాలి ఇవ్వాలి. ఎర్రజెండా సిపిఎం డిమాండ్‌లి రైతుల పొలాలకు పోకుండా దారులు మూసేసి, ప్రభుత్వ భూములు ఆక్రమించిన హిలక్ వెంచర్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ పారెస్ట్ భూములలో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామాములో సర్వే చెయ్యడం జరిగింది. దళితులు బలహీన వర్గాల పేదలు గత 70ఏండ్లుగా, 220 ఎకరాలలో ప్రభుత్వ, పారేస్టు భూములలో 55కుటుంబాలు సాగులో ఉంటూ పంటలు పండించు కుంటున్నారు. కొంత మందికి పట్టాలు ఇచ్చారు. ఇంక అనేక మంది కి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలి. ప్రభుత్వ భూములో ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్న అక్రమ దరులపై ప్రభుత్వం నిర్వహించే చర్యలు తీసుకోవాలి. రైతులు పంట పొలాలకు పోకుండా దారులు బందు చేసి పేదలకు ఇబ్బందులు పెడుతున్నా హిళక్ వెంచర్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. ఇండ్లు ఇండ్ల స్థలాలు కావాలని 609మంది దరఖాస్తులు చేసుకున్నారు అందరికీ ఇవ్వాలని కోరుతున్నాము. గ్రామంలో కరెంటులో ఓల్టేజితో, ట్రాన్స్ ఫార్మర్ సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారు.సీసీ రోడ్స్ , వాటర్ పైపులైన్



ఇబ్బందులు ఉన్నవి.స్మశాన వాటికకు దారి లేదు కరెంటు లైట్స్ వాటర్ సౌకర్యం కల్పించాలి. కమ్యూనిటీ హాల్ లైబ్రెరీ నిర్మించాలి.మోరిలి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు నిర్మించాలి. ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ 4 వారాల డబ్బులు చెల్లించాలి ORS పాకెట్స్ ఇవ్వాలి. మంచి నీల్లు, మెడికల్ కిట్స్, పనిముట్లు ఇవ్వాలని,బిల్డింగ్ నిర్మాణ రంగా కార్మికుల 100మందికి పైగా అన్నారు అందరికి లేబర్ కార్డ్స్,ఇన్స్ రెన్స్ సౌకర్యం కల్పించాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము లేనిచో పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆనందం ప్రభాకర్ మనేయ్య మోగులయ్య కిష్టయ్య నర్సింలు సుకుమార్ ప్రకేశ్ రాములు శాంతయ్య చంద్రయ్య సంగమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ పద్ధతుల్లో హెూలీ పండుగ జరుపుకోవాలి: ఎస్సై వెంకట్ రెడ్డి

- మద్యం సేవించి వాహనాలు నడపరాదు, బైకులపై పెద్ద శబ్దాలు చేస్తూ గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- లోతట్టు ప్రదేశాలు, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి
- రంగుల హెూలీ మీ జీవితాలలో వెలుగులు నింపాలి
- మండల ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై వెంకట్ రెడ్డి




సిర్గాపూర్ మార్చి 13(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని, మండల పరిధిలోని ప్రజలకు ఎస్సై వెంకట్ రెడ్డి హెూలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రజలు సంప్రదాయ పద్ధతుల్లో, ప్రకృతిలో లభించే, చర్మానికి, పర్యావరణానికి హాని కలిగించని న్యాచురల్ కలర్స్ ను వినియోగించి, ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. యువత మద్యం సేవించి వాహనాలను నడపడం, బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లడం వంటివి చేయకూడదన్నారు. బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలను తరుచూ గమనిస్తూ వారికి సరైన మార్గాలను నిర్దేశించాలన్నారు. యువత వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, త్రిపుల్ డ్రైవింగ్, లాంటివి మానుకోవాలని సూచించారు. హెూలీ పండగ సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలల్లో జరుపుకోవాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని సూచించారు. హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని ఎస్సై వెంకట్ రెడ్డి కోరుకుంటూ ప్రజలకు హెూలీ పండగ శుభాకాంశాలు తెలియజేశారు.

# హెూలీ పండుగ సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి




శేరిలింగంపల్లి, మార్చ్ 13 (ప్రజాజ్యోతి):

హెూలీ పండుగ వేళ పోలీసుల ఆంక్షలు.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక చేసిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి కులాలు, మతాలు, ప్రాంతాలు అనే తేడా లేకుండా నిర్వహించుకునే పండుగల్లో హెూలీ ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఆరోజున ఉత్సాహంగా రంగులు పూసుకొని ఆనందంగా గడుపుతుంటారు.హెూలీ పండుగ ఈ ఏడాది శుక్రవారం(14-03-2025) నాడు జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు పలు ఆంక్షలు విధించారు. 14వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ 6 గంటల వరకు ఆంక్షలు విధించారు. రోడ్డు మీద వెళ్లేవారి పై రంగులు చల్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేకాదు.. రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సీపీ అవినాష్ మహంతి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.మరోవైపు హెూలీ రంగులతో ఇబ్బందిపడే వారు ఇంట్లోనే ఉండాలని.. బయటకు వచ్చేవారికి విశాల దృక్పథం కలిగి ఉండాలన్నారు.ఇదిలా ఉండగా.. ప్రస్తుతం రంజాన్ మాసం కావడం, హెూలీ పండుగ శుక్రవారం రావడంతో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హెూలీ వేళ రోడ్ల మీద తిరిగే వారిపై రంగులు చల్లడం కామన్.. అయితే. రంజాన్ మాసం.. పైగా శుక్రవారం కావడంతో ఆరోజున ముస్లింలు చాలా నిష్ఠగా ఉంటారు. ఈ క్రమంలోనే ఎలాంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసులు ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# రూ.4 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు



కోహెడ, మార్చి 13 (ప్రజా జ్యోతి):

కోహెడ మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన వెల్దండి సత్తయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని MNJ క్యాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎంపీ పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగానే, ఆయన ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా సత్తయ్య వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 4,00,000/- (నాలుగు లక్షల రూపాయల) LOC మంజూరు చేయించారు. సత్తయ్య కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపద సమయంలో అండగా నిలిచిన ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.ఈ సహాయం జరిగేందుకు కృషి చేసిన గ్రామ శాఖ అధ్యక్షులు పోలు శ్రీనివాస్ కి కూడా కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హెూలీ పండగ రోజు రసాయనాలు వాడొద్దు

- బిజెపి ఒబిసి మోర్చాలు రాష్ట్ర ఈసీ సభ్యుడు అరుణ్ రాజ్ శేరికార్

సిర్గాపూర్ మార్చి 13(ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజ్లాంపాడ్ గ్రామానికి చెందిన బిజెపి ఒబిసి మోర్చాలు రాష్ట్ర ఈసీ సభ్యుడు అరుణ్ రాజ్ శేరికార్ గురువారం పత్రిక ప్రకటన లో మేడ్లడుతూ హెూలీ పండగ రోజు రసాయనాలు పదార్థాల ను వాడొద్దని, పూల రంగులే ముద్దని, రసాయన రంగులు వాడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. పువ్వుల రంగులు వాడి సంతోషంగా హెూలీ పండుగను జరుపుకోవాలన్నారు. యువత పండుగ అని డ్రింక్ చేసి డ్రైవ్ చెయ్యకూడదని అరుణ్‌రాజ్ శేరికార్ విజ్ఞప్తి చేసారు. అలాగే ఖేడ్ నియోజకవర్గంలో ప్రజలందరికి హెూలీ పండుగ శుభకాంక్షలు తెలిపారు.

# ఇంటి ధ్రువపత్రాలు పోయాయని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.

ధారూర్ మార్చి 13(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోనిగురుదోట్ల గ్రామపంచాయతీకి చెందిన విస్లావత్ విశాల్ తండ్రి లక్ష్మణ్ నాయక్.విస్లావత్ చింటూ తండ్రి లక్ష్మణ్ నాయక్. గురుదోట్ల గ్రామ నివాసి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనంగడు పుతున్నారు. ఈ నెల 5 నా పని నిమిత్తం మండల కేంద్రంనికి బైక్ పై వచ్చారు.మార్గ మధ్యలో తన చేతిలో ఉన్న తన ప్లాట్ ధ్రువపత్రాలు పడిపోయినాయి.గిఫ్ట్ డీడ్ ధ్రువపత్రాల నంబర్ 4967/2022 రిజిస్ట్రేషన్ తేదీ 01-10-2023. సంవత్సరం వికారాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ వికారాబాద్ కలిగిన మా ప్లాట్ ధూపత్రాలు బైక్ పై నుండి జారి పడిపోయినాయి. చుట్టుపక్కల ఎంత చూసినా దొరకలేవు. ధృవపత్రాల నిమిత్తం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కావున ఎవరికైనా కనిపించిందా దొరికిన ఈ నెంబర్ 7671063483. సంప్రదించగలరు. ఫిర్యాదు నిమిత్తం ఎస్ఐ అనిత. దర్యాప్తు చేస్తున్నారు.పైన రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగిన ధూపత్రాలుఎవరికైనా కనిపించినా ధారూర్ ఎస్ఐ 8712670033 నంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## పర్మన్న మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉమర్‌కు మాన్ అఫ్ ది మ్యాచ్

చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):

పర్మన్న ట్రస్ట్ వ్యవస్థాపకులు పెద్దోళ్ల దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "పర్మన్న మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్"లో గురువారం మల్కాపూర్ జట్టు ఇబ్రహీంపల్లి జట్టు తలపడగా మల్కాపూర్ జట్టు విజయం సాధించింది. ఈ నేపథ్యంలో మల్కాపూర్ జట్టుకు చెందిన ఆటగాడు ఉమర్ మాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. బిజెపి నేత డాక్టర్ మాల్గారి డా. వైభవ్ రెడ్డి, పెద్దోళ్ల దయాకర్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఆటగాన్ని అభినందించి ట్రోఫీ అందజేశారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని టోర్నమెంట్ నిర్వాహకుడు పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాకర్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, శ్రీనివాస్, శర్వలింగం, ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకులు రావుల తేజ మరియు ప్రగతి నగర్ యువ నాయకులు తేజశ్ వర్మ పుట్టిన రోజు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది.

కుత్బుల్లాపూర్ మార్చ్ 14(ప్రజా జ్యోతి)

130 డివిజన్ సుభాష్ నగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్, 129 డివిజన్ యువ నాయకులు రావుల తేజ మరియు ప్రగతి నగర్ యువ నాయకులు తేజశ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. అనంతరం హన్మాంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురువ రెడ్డి, సంజీవ రెడ్డి, సత్తి రెడ్డి, నాగి రెడ్డి, భాస్కర్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు లాయక్, అజయ్, గఫ్ఫార్, చారి, కరణ్, యూసుఫ్, నాగేంద్ర, రామ్, అంజి రెడ్డి, మహేష్, ఖాజా, వర్మ, హరి,



శ్యామ్, రబిన్, వెంకట్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

మొయినాబాద్ మార్చి13(ప్రజా జ్యోతి )

చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రజాపాలన లో భాగంగా మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్ ,పిఏసి ఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ వినోద్, సర్దానగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోడ జంగయ్య, డైరెక్టర్లు బిల్లపాటి సత్యనారాయణ కావలి రమేష్ ముదిరాజ్, మాజీ పి ఏ సీ ఎస్ చైర్మన్ కావలి యాదయ్య ముదిరాజ్, మాజి ఎంపీటీసీలు పట్నం రాంరెడ్డి, యాదయ్య , జిల్లా మత్స్యకార చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ రేనట్ల రాజుగౌడ్, మాజీ సర్పంచ్




చేగూరి రామకృష్ణ గౌడ్, దూది ప్రవీణ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొక్కా వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మిన్హాజోద్దీన్, మాధపురం విజయ రాజ్ ,బంటు సంజీవ,నరేష్, యాదగిరి చారి,పార్టీ నాయకులు మల్లేష్ ముదిరాజ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు అన్ని ఉద్యోగ నియమకాలు నిలిపివేయాలి

మొయినాబాద్ మార్చి 13 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల కేంద్రంలో రిలే నిరసన దీక్షలు బిఆర్ఎస్ పార్టీ తరఫునుంచి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి అని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెనువెంటనే వర్గీకరణ చేసినాకనే ఉద్యోగ నియమకాలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చినసంగతి అందరికీ తెలిసిందే నేడు మాట నిలబెట్టు కోకుంటే తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మన బిఆర్ఎస్ పార్టీ తరపున ఎస్సీ వర్గీకరణ అయ్యేంతవరకు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పూర్తి మద్దతుగా మొయినాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ ఉంటుంది అని రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత్ రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు దారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గునుగుర్తి జయవాంత్, జగన్




మోహన్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మోర శ్రీనివాస్, సత్తి రెడ్డి, పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్, గునుగుర్తి దర్శన్, కరొళ్ల భాస్కర్, నెమలిగారి రవి పాల్, అసిఫ్, అశోక్, వికాస్ మరియు బీ.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాముని పౌర్ణమి శాంతియుతంగా జరుపుకోవాలి మోమిన్ పెట్ ఎస్సై అరవింద్




మోమిన్ పేట్ మార్చి 13( ప్రజా జ్యోతి)

గ్రామాలలో కాముని పౌర్ణమి జరుపుకునే యువకులు శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్సై అరవింద్ సూచించారు గురు వారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కామిని పౌర్ణమి జరుపు కునే యువకులు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు గ్రామంలో ఎలాంటి గొడవలకు తావివ్వకూడదని ఆయన అన్నారు గ్రామంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించబడుతుంది తాగి ఎవరైనా గొడవలకు దిగితే వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు రంగవల్లి జరుపుకునే సమయంలో యువకులు గొడవపడరాదని ఆయన అన్నారు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డీఎం

### -ప్రయాణికుల సమస్యలపై నేరుగా మాట్లాడే అవకాశం



తాండూర్ మార్చి 13 ప్రజాజ్యోతి :

తాండూరు బస్ డిపో ద్వారా వివిధ గ్రామాలకు నడుపుతున్న బస్సుల సమస్యలపై ప్రయాణికులు నేరుగా డిఎం మేనేజర్ తో మాట్లాడే వెసులుబాటు కల్పిస్తూ తాండూర్ బస్సు డిపో మేనేజర్ సురేష్ కుమార్ డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిపో మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. తాండూర్ బస్ స్టేషన్ నుండి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే ప్రయాణికుల సమస్యలపై స్వయంగా తెలుసుకునేందుకుగాను ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అధికారికంగా నిర్ణయించిన సమయంలో మాత్రమే సెల్ నెంబరు 9959226251 కు ఫోన్ చేసి తగు సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని తాండూరు బస్ స్టేషన్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రీమియర్ లింగ్ బహుమతులు ప్రధానం బహుమతులు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

కేశంపేట మార్చి (13 ప్రజాజ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని లింగం ధన గ్రామంలో ప్రీమియర్ లిగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొని యువత గురించి మాట్లాడారు యువత చదువుతోపాటు క్రీడారంగాలలో రాణించాలని ఆయన కోరారు ఈ పోటీల్లో విన్నర్ గా భారత్ టీం రన్నర్ గా నిలిచాయి గెలుపొందిన వారికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు అందజేశారు అదేవిధంగా నాగిళ్ల వెంకటేష్ టీం సభ్యులకు నగదు బహుమతిగా అందజేశారు అనంతరం రన్నర్ టీంకు లింగం ధన గ్రామానికి చెందిన బండెల రాజేందర్ రెడ్డి 15 వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు వచ్చిన క్రీడా కారులను ప్రోత్సహించేందుకు గ్రామ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేశారు పోటీలో మ్యాన్ ఆఫ్ ద సిరీస్ రాజశేఖర్ బెస్ట్ బ్యాట్ మాన్ శేఖర్ బెస్ట్ బౌలర్ చందు ప్రతిభను చాటారు వీరికి బండల తిరుపతిరెడ్డి షీల్డ్స్ కు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడమ రాంరెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి



సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ నాగిళ్ల వెంకటేష్ బండల తిరుపతిరెడ్డి బండల రాజేందర్ రెడ్డి దిశ లక్ష్మారెడ్డి బండల తిరుపతిరెడ్డి చిన్న రామస్వామి శ్రీశైలం పంది ,శ్రీనివాస్ రెడ్డి రాములు, పురుషోత్తం, జంగయ్య, ఆర్గనైజర్ కృష్ణ వినయ్, మంగలి శ్రీను, శేఖర్ తో పాటు గ్రామస్తులు క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి:సిఐ హనుమంతు

రాయికోడ్ మార్చి 13 (ప్రజాజ్యోతి)

రంజాన్ మాసం కొనసాగుతున్న దృష్ట్యా శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా ఏలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జహీరాబాద్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో రాయికోడ్, న్యాల్కల్, జరా సంఘం ముస్లిం మరియు హిందూ సోదరులను ఆహ్వానించి ప్రెస్ మీటింగ్ గురువారం సీఐ హనుమంతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. అందులో భాగంగా నమాజు సమయంలో ఎక్కువ మంది ఉండడం ద్వారా సమస్యలు ఎదురుకోకుండా పోలీసు వారు మీకు ఎలాంటి సాయం చేయాలి అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సంఘటనలు జరిగితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, ఎలాంటి కార్యక్రమాలు చేసిన పోలీసు వారికి ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటూ నమాజ్ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ అలాగే రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పోలీసులు,



మత పెద్దల ద్వారా పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నారాయణ, నరేష్, గజిని తదితరులు పాల్గొన్నారు.

# కష్టసుఖాలలో సాగిన 25 సంవత్సరాల వివాహ వసంతాల వేడుక

**- 25 వసంతాల దాపొంత్య జీవితం పూర్తి చేసుకున్న తూర్పు శివకుమార్ రెడ్డి లావణ్య రెడ్డి**

**- కన్నుల పండుగ జరిగిన వివాహ వార్షికోత్సవ వేడుక ం దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ**

మొయినాబాద్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్ నగర్ మున్సిపల్ లో వ్యవసాయ క్షేత్రంలో బుధవారం చిలుకూరు మున్సిపాలిటీకి చెందిన తూర్పు లావణ్య శివకుమార్ రెడ్డి 25 వసంతాలు వివాహ దాంపాత్యాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు మండల నాయకులు పెద్దలు మరియు శ్రేయోభిలాషులు విచ్చేసి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు ఒకరికొక్కరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమానికి వచ్చిన అతిథిలు శాలువా బొక్కేలతో సన్మానించారు, అనంతరం దంపతులను ఆశీర్వదించారు. వారి కుమారులు తూర్పు గౌతంరెడ్డి, వివేక్ రెడ్డి ప్రత్యేకంగా వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్, బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, మొయినా బాద్ మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పల్లగుల్ల మల్లేష్ యాదవ్, విశ్వకర్మ సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, శ్రీకాంత్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సంజిత్ రెడ్డి, మల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా పుట్టినరోజు వేడుకలు



( ప్రజా జ్యోతి) సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని నిహారిక పుట్టినరోజు సందర్భంగా గురు వారం. వారి స్వగృహంలో తోటి చిన్నారుల తోకలిసి కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. చిన్నారి నిహారిక వేడుకలకు విచ్చేసిన పలువురు నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా దీవించారు. పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించిన వారికి నిహారిక తల్లిదండ్రులు ధన్య వాదాలు తెలిపారు.

# నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- రేగడి ఘనపూర్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి**

**- ఓపెన్ వెల్ బావులలో మోటర్ గురించి నీటి ఎద్దడిని తీర్చిన రాంరెడ్డి**



చేవెళ్ల మార్చి 13(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండల పరిధిలో రేగడి ఘనపూర్ గ్రామంలో నీటీ ఎద్దడి సమస్య ఉందని గ్రామ మాజీ సర్పంచ్ రాంరెడ్డి అన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని తెలిపారు. గ్రామ ప్రజల నీటి కష్టాలను చూసి చలించిన రాంరెడ్డి మన సొంత ఖర్చులతో గ్రామంలోని 3 వార్డ్ 6 వార్డులలో ఉన్న ఓపెన్ వేల్ బావులలో మోటర్లు దించి నీటి ఎద్దడి సమస్యను తీర్చారు. గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామస్తులు రామ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు నే దూరి భాస్కర్ కుమారితే పుష్పాలంకరణ ఆహ్వానం పత్రిక



కుత్బుల్లాపూర్ మార్చ్ 13(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు నే దూరిభాస్కర్ కుమారితే పుష్పాలంకరణ ఆహ్వానం పత్రిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిట్ల మల్లేష్ మురళీకృష్ణ రాజు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.